1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 119 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 13 మార్చి 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 119 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 13 March 2025 PAGES : 8 PRICE : 3/-

## మారిషస్‌లో ప్రధాని మోదీ పర్యటన

**అత్యున్నత జాతీయ పురస్కారం అందించి మోదీని గౌరవించిన మారిషస్ ప్రభుత్వం**

**ఇది 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమన్న మోదీ**



**(షణ్ముఖ వెలుగు, న్యూఢిల్లీ, మార్చి 12)**
ప్రధాని నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన కొనసాగుతోంది. మోదీకి మారిషస్ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ విశిష్ట పురస్కారాన్ని తాను వినమ్రంగా స్వీకరిస్తున్నానని, మారిషస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మోదీ పేర్కొన్నారు. మారిషస్ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ సందేశం ఇచ్చారు. ఇది నా ఒక్కడికి లభించిన పురస్కారంగా భావించడంలేదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. కాగా, మారిషస్ రాజధాని

# 'జయకేతనం'

## పేరిట జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ

- సభకు నామకరణం చేసిన 'పవన్ కళ్యాణ్'
- సభాప్రాంగణంలో మూడు ముఖద్వారాలకు మహానుభావుల పేర్లు
- పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో రేపు మధ్యాహ్నం 3గంటలకు సభ
- సభా వేదిక నుంచి యువత, రైతు, మహిళా ప్రతినిధులకు మాట్లాడే అవకాశం
- ఆంధ్ర, తెలంగాణాలతో పాటు మిగతా రాష్ట్రాల నుంచి జనసైనికులు, వీరమహిళలు రాక
- లక్షలాది జనం అంచనాలతో సభ ఏర్పాట్లు






**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 12)**
జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద 14న (శుక్రవారం) జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సభకు 'జయకేతనం' అని జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ బుధవారం నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోనుంది. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నట్లు పార్టీ అధిష్టానవర్గాలు వెల్లడించాయి. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా జరగనుంది.

**ముఖద్వారాలకు ముగ్గురు పేర్లు...** పిఠాపురం ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా సభాప్రాంగణంలోని మూడు ముఖద్వారాలకు ముగ్గురు పేర్లు పెట్టారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేసిన చరిత్ర ఉంది. రెండో ముఖ ద్వారానికి అన్నసమర్పణతో పేరొందిన మహనీయురాలు డొక్కా సీతమ్మ పేరు పెట్టారు. ఇక మూడో ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి (తరువాయి 2లో...)

## చుట్టూ ఉన్న కోటరీతో జగన్ నష్టపోతున్నారు

- మళ్లీ వైసీపీలో చేరనని స్పష్టీకరణ
- విరిగిన మనసు మళ్లీ అతుక్కోదని వ్యాఖ్య
- వైసీపీలోనే ఉండాలని జగన్ కోరినా ఒప్పుకోలేదు
- జగన్ బాగుండాలనే తాను కోరుకుంటున్నానని వ్యాఖ్య
- మీడియాతో మాజీ రాజ్యసభ సభ్యులు వై విజయసాయిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 12)**
కాకినాడ పోర్టు వాటాలను బలవంతంగా బదిలీ చేయించుకున్నారన్న కేసులో నిందితుడిగా ఉన్న మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సీఐడీ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మీడియాలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఎదగడానికి తనను కొందరు కిందకు లాగారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ చుట్టూ ఉన్న కోటరీ కారణంగా ఆయనకు తీవ్ర నష్టం జరుగుతోందని చెప్పారు. కోటరీ నుంచి బయటకు రాకపోతే జగన్ కు రాజకీయ భవిష్యత్తు ఉండదని అన్నారు. తన మనసులో జగన్ కు సుస్థిరమైన స్థానం ఉందని విజయసాయి చెప్పారు. జగన్ మనసులో మాత్రం తనకు స్థానం లేదని... అందుకే తాను పార్టీ నుంచి బయటకు వచ్చేశానని తెలిపారు. కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని చెప్పారు. కోటరీ మాటలు వినొద్దని జగన్ కు స్పష్టంగా చెప్పానని తెలిపారు. భవిష్యత్తుల్లో మళ్లీ వైసీపీలో చేరే అవకాశమే (తరువాయి 2లో...)

## వైసీపీ పాలనలో విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్స్ పతనం

**వీసీల నియామకాల్లో పారదర్శకత లోపించింది**

**టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యాభివృద్ధి జరిగింది**

**విశ్వవిద్యాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యం**

**శాసనమండలిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**




**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 12)**
జగన్ రెడ్డి తన కుటుంబ సభ్యులను, పార్టీ కార్యకర్తలను విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లుగా నియమించారని, దీనివల్ల రాష్ట్రంలోని ఉన్నత విద్యా ప్రమాణాలు దిగజారాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. విద్యారంగంలో సంస్కరణల పై మండలిలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ విద్యాశాఖ భారం కాదు, తన బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఏ శాఖ కావాలని అడిగినప్పుడు కఠిన శాఖ ఇవ్వాలని కోరాను. అందులో భాగంగా తానే విద్యాశాఖ కావాలని స్వయంగా అడిగాను. అసమానతలు పోవాలంటే విద్యతోనే సాధ్యం అని చెప్పాను అని లోకేశ్ వివరించారు. (తరువాయి 2లో...)

## మహిళల అభివృద్ధికి ఎళ్లవేళలా కట్టుబడి ఉన్నాం


## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యమన్న సీఎం

**డ్వాక్రా మహిళలకు రూ.65 వేల కోట్ల రుణాలు అందిస్తాం**

**మహిళా భద్రతకు శక్తి యాప్**

**164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరణ**

**అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 12)**
మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని... టీడీపీది, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం శాసనసభలో మహిళా సాధికారత పై ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచే మహిళాభ్యున్నతికి కృషి జరిగిందని, నిన్న, నేడు, రేపు ఎల్లప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఉద్ఘాటించారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, తాను డ్వాక్రా సంఘాలను స్థాపించి వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేశామని చంద్రబాబు గుర్తు చేశారు. రానున్న సంవత్సరంలో లక్షా 75 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచం నాగరికత వైపు పయనిస్తున్నా, నేటికీ మహిళలపై వివక్ష కొనసాగడం బాధాకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని, రాజకీయాల్లో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. అమరావతి నేడు నిలబడి ఉందంటే (తరువాయి 2లో...)

మొదటి పేజీ తరువాయి

# 'జయకేతనం'





చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగింది. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ అధిష్టానం పేర్కొంది.

**జయకేతనం పేరిట సభ....** భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని.. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని.. అందుకే జయకేతనం అని సభకు పేరు పెట్టారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**భాష, యాస, సంస్కృతిని ప్రతిబింబించేలా...**మధ్యాహ్నం 3 గంటలకు మొదలయ్యే ఈ సభ దాదాపు ఐదు గంటలపాటు సాగనున్నది. మన భాష, యాస, సంస్కృతిని ప్రతిబింబించేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు ఉంటుంది.

**ఇతర రాష్ట్రాల నుంచి భారీగా...** సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభకు ఏపీ, తెలంగాణ నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్నారు. వారికి ఎటువంటి ఇక్కట్లు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా తిరుగు ప్రయాణంలో భోజనానికి ఇబ్బంది కలకుండా ముఖ్యమైన నాలుగు రహదారుల్లో భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నారు.

**యువతకు ప్రత్యేకంగా ఆహ్వానం...** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభలో యువతకు మాట్లాడే అవకాశం కల్పించాలని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అందుకు అనుగుణంగా పార్టీ అధిష్టానం ప్రణాళిక రూపొందిస్తుంది. అదే విధంగా రైతు, మహిళా ప్రతినిధులు మాట్లాడతారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై జనసేన నాయకులు మాట్లాడతారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, అభివృద్ధి కార్యక్రమాలపై జనసేనాని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారు.

**75 సీసీ కెమెరాలతో నిఘా...**ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ ఈ సభకు హాజరవుతున్నందున ఆయన భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీస్ డిపార్టుమెంట్ తీసుకుంటుంది. పార్టీ పరంగా కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం 75 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు. బందోబస్తు విషయంలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నారు.





## మారిషస్‌లో ప్రధాని మోదీ పర్యటన

పోర్ట్ లూయిస్ లో మోదీకి నిన్న ఘన స్వాగతం లభించింది. మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గులామ్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి భారత ప్రధానికి స్వాగతం పలకడం విశేషం.

## చుట్టూ ఉన్న కోటరీతో జగన్ నష్టపోతున్నారు

లేదని స్పష్టం చేశారు. విరిగిపోయిన మనసు మళ్లీ అతుక్కోదని అన్నారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు వినకూడదని విజయసాయి అన్నారు. చెప్పుడు మాటలు వింటే... అతను నాయకుడే కాదు... ప్రజలు, పార్టీ కూడా నష్టపోకతప్పదని చెప్పారు. తనకు, జగన్ మధ్య కొందరు విభేదాలు సృష్టించారని తెలిపారు. కోటరీకి అనుకూలంగా ఉంటేనే జగన్ వద్దకు తీసుకెళతారని చెప్పారు. జగన్ వద్దకు ఎవరినైనా తీసుకెళ్లాలంటే... కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. జగన్ బాగుండాలనే పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తాను కోరుకుంటున్నానని అన్నారు. కోటరీ నుంచి బయట పడకపోతే జగన్ భవిష్యత్తు కష్టంగా ఉంటుందని చెప్పారు. "సార్... మీ మనసులో నాకు స్థానం లేదు. మీ మనసులో స్థానం లేనప్పుడు నేను పార్టీలో ఉండలేను. ఎవరు నిజాలు చెబుతున్నారో... ఎవరు అబద్ధాలు చెబుతున్నారో అర్థం చేసుకోండి. కోటరీ నుంచి బయటపడండి" అని జగన్ తో తాను మాట్లాడినప్పుడు ఆయనకు స్పష్టంగా చెప్పానని విజయసాయిరెడ్డి తెలిపారు. పార్టీలో తనకు ఎన్నో పదవులు ఇచ్చారని... దీన్ని తాను కాదనడంలేదని చెప్పారు. కానీ, తనను ఎన్నో విధాలుగా అవమానించారని, కష్టపెట్టారని... తన మనసు విరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఉండాలని జగన్ తనను కోరినప్పటికీ తాను ఒప్పుకోలేదని చెప్పారు.

## మహిళల అభివృద్ధికి ఎళ్లవేళలా కట్టుబడి ఉన్నాం మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యమన్న సీఎం

అది మహిళలు చూపిన చొరవ వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, అమరావతి కోసం భూములిచ్చిన రైతులను అవహేళన చేసిందని విమర్శించారు. ఐదేళ్లపాటు అమరావతి మహిళలు వీరవనితల్లా పోరాడారని, వారి ఇళ్లపై డ్రోన్‌లు ఎగరవేసి పైశాచికానందం పొందారని ధ్వజమెత్తారు. మహిళలను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ 1983లో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ, ప్రతి ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ప్రతి డివిజన్‌కు ఇంజినీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. 1995లో తాను ముఖ్యమంత్రి అయ్యాక విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టాలని నిర్ణయించానని గుర్తు చేశారు. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మిగా భావించి రూ.5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి, 18 ఏళ్ల తర్వాత ఆ డబ్బులను కానుకగా ఇచ్చామని తెలిపారు. 8, 9, 10 తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశామని, ప్రతిభా భారతికి స్పీకర్‌గా అవకాశం ఇచ్చి మహిళలందరినీ గౌరవించామని అన్నారు. ప్రస్తుతం దేశ రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి మహిళలేనని, తమ ప్రభుత్వంలో ముగ్గురు మహిళా మంత్రులు ఉన్నారని, 175 ఎమ్మెల్యే స్థానాల్లో 21 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ 8 శాతంతో మొదలుపెట్టిన మహిళా రిజర్వేషన్లను తాను 33 శాతానికి చేర్చానని, ఇటీవల చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించిందని చంద్రబాబు అన్నారు. రిజర్వేషన్లు అమలైతే చట్టసభకు 75 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉంటారని తెలిపారు. కట్టెల పొయ్యిపై తన తల్లి పడుతున్న కష్టం చూసి దీపం పథకం తెచ్చానని, దేశంలో అత్యధికంగా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. పసుపు కుంకుమ కింద ఒక్కో డ్వాక్రా మహిళకు రూ. 10 వేల చొప్పున రూ.9,689 అందించామని, స్త్రీ నిధి కింద రూ. 4,440 కోట్ల ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, తల్లికి వందనం, అన్న అమృత హస్తం, బాలామృతం, బాలికలకు రక్ష, పెళ్లికానుక, గిరి గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు, సామూహిక శ్రీమంతాలు నిర్వహించామని తెలిపారు. 2014-2019 మధ్య డ్వాక్రా మహిళలకు రూ. 8,500 కోట్లు రుణమాఫీ చేశామని, ఈ 9 నెలల్లో 7,338 స్వయం సహాయక సంఘాలను, 18 జిల్లా అర్బన్ సమాఖ్యలను ఏర్పాటు చేశామని చంద్రబాబు అన్నారు. 4,91,221 మంది డ్వాక్రా గ్రూపులకు రూ.4,217 కోట్ల స్త్రీ నిధి రుణాలు ఇచ్చామని, బ్యాంకు లింకేజీ ద్వారా 51 లక్షల మందికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.29,486 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో రూ. ఒక లక్షా 4 వేల 578 కోట్లు, మెప్మా గ్రూపులకు రూ. 13,860 కోట్లు ఇచ్చామని చెప్పారు. వచ్చే ఏడాదికి 15 వేల కోట్ల రుణాలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సెర్ప్ కింద డ్వాక్రాలో గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల 48 వేల 497 సంఘాలు ఉండగా, వీటిలో 88 లక్షల 31 వేల 116 మంది సభ్యులు ఉన్నారని, వారంతా రూ. 33 వేల 942 కోట్లు రుణాలు తీసుకున్నారని, వచ్చే ఏడాదికి రూ. 50 వేల కోట్లు రుణాలు టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. సఖి నివాస్ కింద 23 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేశామని, 4,500మంది అందులో నివాసం ఉంటున్నారని, పబ్లిక్ ప్లేస్‌లలో 304 బేబీ ఫీడింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని, 5 లక్షల 544 మందికి బాల సంజీవని పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కుట్టు మిషన్లు, బ్యూటీ థెరపీ, నర్సింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. 63 లక్షల 36 వేల 932 మందికి పెన్షన్లు ఇస్తుండగా, అందులో 50 శాతంపైగా మహిళలేనని తెలిపారు. 37 లక్షల 39 వేల 522 మంది మహిళలు పెన్షన్లు అందుకుంటున్నారని, ఒక్క మహిళలకే పెన్షన్ల కింద నెలకు రూ.1,543 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. లక్షా 77 వేల 523 మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నామని, గతంలో ఎవ్వరూ ఇలా ఇవ్వలేదని, భర్త చనిపోతే వితంతు పెన్షన్ అందేది కాదని, ఒంటరి మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని, వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని, అమూల్ వలే మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు ఒక బ్రాండ్ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తే అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని చంద్రబాబు అన్నారు. మన ఆడబిడ్డలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచంలోని అన్ని మార్కెట్లలో పెడతామని, బనానా ఫైబర్ తో బ్యాగులు, శారీస్, బొమ్మలు తయారు చేస్తున్నారని, గుర్రపు డెక్కతో కూడా బ్యాగులు తయారు చేస్తూ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. ర్యాపిడోతో ఒప్పందం చేసుకున్నామని, వెయ్యి ఎలక్ట్రిక్ వాహనాలను మహిళలే నడపనున్నారని, దీని ద్వారా మహిళలకు అదనపు ఆదాయం వస్తుందని, హోమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా మహిళలకు ఆన్ లైన్ ట్రైనింగ్ ఇప్పిస్తామని, నేషనల్ అప్రన్ షిప్ స్కీమ్ కింద 25 వేలమందికి ఎంపిక చేసి శిక్షణ ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, అలీప్ సంస్థ విజయవాడ, అనాకపల్లి, కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టనున్నారని, లక్షా 50 వేల మందికి కుట్టుమిషన్లు ఇప్పిస్తున్నామని అన్నారు. చివరగా, మహిళా భద్రత, హక్కులు, గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మారుమూల పల్లెలో ఉండే ఆడబిడ్డ పట్టణాలకు వచ్చి గౌరవంగా ఉద్యోగం చేసుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## వైసీపీ పాలనలో విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్స్ పతనం

ఆయన ఇంకా మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఆర్ఐఎఫ్) ర్యాంకింగ్స్ లో 200 లోపు ర్యాంకుల్లో రాష్ట్రంలోని 9 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఉండేవని, ప్రస్తుతం ఆ సంఖ్య 5కు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం 2019లో 29వ ర్యాంకులో ఉండగా, ప్రస్తుతం 41వ ర్యాంకుకు పడిపోయిందని, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 72 నుంచి 100-150 మధ్యకు పడిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గతంలో ర్యాంకింగ్ కు ఎంపిక కాకపోయినా, 2024లో 97వ స్థానానికి చేరుకుందని తెలిపారు. జేఎన్టీయూ అనంతపూర్, కాకినాడ, ఎస్కేయూ, పద్మావతి మహిళా యూనివర్సిటీలు ర్యాంకింగ్ కు ఎంపిక కాలేదని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం వీసీల నియామకాల్లో పారదర్శకంగా వ్యవహరించలేదని లోకేశ్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం ఐఐటీ ఖరగ్ పూర్, ఎన్ఐటీ వరంగల్‌లో పనిచేసిన అనుభవజ్ఞులను వీసీలుగా నియమించిందని ఆయన గుర్తు చేశారు. పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీకి తమ వైస్ ఛాన్సలర్‌ను తీసుకువెళ్లారని, తాము నియమించిన వీసీలు ఎవరూ తమ బంధువులు కానీ, స్నేహితులు కానీ కాదని లోకేశ్ స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఐఐఐటీలకు గవర్నర్ ఛాన్సలర్‌గా ఉంటారని, గత ప్రభుత్వం ముఖ్యమంత్రిని ఛాన్సలర్ గా చేసే ప్రయత్నం చేసిందని, దానిని తాము రద్దు చేసి తిరిగి గవర్నర్ కే ఆ బాధ్యత అప్పగించామని లోకేశ్ తెలిపారు.

## కాకినాడ పోర్టు వ్యవహారంలో కీలకపాత్రధారుడు

### వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి
### వైసీపీ మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి
### కేవీ రావుకు విక్రాంత్‌రెడ్డిని తానే పరిచయం చేశాను
### కేవీ రావుకు, వైవీ సుబ్బారెడ్డికి మంచి సాన్నిహిత్యం ఉంది



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 12)**

కాకినాడ పోర్టు వాటాల బదిలీ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అన్నీ వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డేనని మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించి విజయసాయిరెడ్డి సీఐడీ విచారణ బుధవారం సాయంత్రం ముగిసింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన పలు విషయాలను వెల్లడించారు. కాకినాడ పోర్టు వ్యవహారంలో సూత్రధారులు, పాత్రధారులు ఉన్నారు. ఈ వ్యవహారంలో కీలక వ్యక్తి విక్రాంత్ రెడ్డి అని చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి కుమారుడిగానే విక్రాంత్‌రెడ్డి తనకు తెలుసని సీఐడీ అధికారులకు తాను చెప్పానని అన్నారు. కామన్ ఫ్రెండ్ ద్వారా కేవీ రావును విక్రాంత్‌రెడ్డికి పరిచయం చేశానని తెలిపారు. పోర్టు యజమాని కేవీరావుతో తనకు ఎలాంటి లావాదేవీలు లేవని చెప్పారు. వైసీపీ అధినేత జగన్‌ను కాపాడేందుకు మీరంతా యత్నిస్తున్నారా? అని సీఐడీ అధికారులు తనను ప్రశ్నించారని... ఈ కేసుతో జగన్‌కు సంబంధం లేదని తాను చెప్పానని తెలిపారు. కేవీ రావుకు, వైవీ సుబ్బారెడ్డికి మంచి సాన్నిహిత్యం ఉందని విజయసాయి తెలిపారు. వైవీ సుబ్బారెడ్డి అమెరికాకు ఎప్పుడు వెళ్లినా కాలిఫోర్నియాలో కేవీ రావుకు చెందిన ఒక రాజభవనంలో ఉండేవారని చెప్పారు. పోర్టు వ్యవహారంతో జగన్ కు సంబంధం లేదని అన్నారు. ఇది రాజకీయ ప్రేరేపిత కేసు అని చెప్పారు. ఆది నుంచి అంతం వరకు పోర్టు వాటాల వ్యవహారాన్ని డీల్ చేసింది విక్రాంత్ రెడ్డే అని కామన్ ఫ్రెండ్స్ తో కేవీ రావు చెప్పారని తెలిపారు. ఈ వ్యవహారం గురించి తనకు పూర్తి అవగాహన ఉందని, సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. కేవీ రావు రాజకీయ బ్రోకర్ అని, ఆయనంటే తనకు అసహ్యమని చెప్పారు. తాను వ్యవసాయం చేసుకుంటున్నానని, ప్రస్తుతం అదే పనిలో ఉన్నానని విజయసాయి చెప్పారు. గతంలో నాయకుడి పై భక్తి ఉండేదని... ఇప్పుడు దేవుడి పై భక్తి ఉందని అన్నారు. తాను ప్రలోభాలకు లొంగిపోయానని జగన్ అన్నారని, తాను ప్రలోభాలకు లొంగలేదని చెప్పారు. భవిష్యత్తులో తన పై విమర్శలు, ఆరోపణలు చేసినా తాను పట్టించుకోనని అన్నారు.

## ఏపి హైకోర్టులో పోసానికి షాక్

### పోసాని పై సీఐడీ పీటీ వారెంట్
### పీటీ వారెంట్ కొట్టేయాలంటూ
### హైకోర్టులో పోసాని లంచ్ మోషన్ పిటిషన్
### పోసాని లంచ్ మోషన్ పిటిషన్ కొట్టివేసిన న్యాయస్థానం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 12)**



సీఐడీ పీటీ వారెంట్‌కు బ్రేక్ వేయాలన్న పోసాని కృష్ణమురళి ప్రయత్నం విఫలమైంది. ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ పీటీ వారెంట్‌ను రద్దు చేయాలన్న ఆయన విజ్ఞప్తిని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. హైకోర్టు నిర్ణయంతో పోసాని తీవ్ర నిరాశకు గురయ్యారు. పోసానిని ఇప్పటికే పీటీ వారెంట్‌పై కర్నూలులో అదుపులోకి తీసుకున్నామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేశారు. ఆయన్ని మంగళగిరి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు కర్నూలు నుంచి తీసుకువస్తున్నట్టు పీపీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి పోసాని పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## జెత్వానీ కేసులో ముగ్గురు ఐపిఎస్ అధికారుల సస్పెన్షన్ పొడగింపు

### ఇప్పటికే సస్పెండ్ అయిన
### పీఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీ
### సస్పెన్షన్ మరో ఆరు నెలలు పొడిగింపు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 12)**

ముంబై నటి కాదంబరీ జెత్వానీని అరెస్ట్ చేసి, ఇబ్బందులు పెట్టిన వ్యవహారంలో ఏపీకి చెందిన ముగ్గురు ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్ ను రాష్ట్ర ప్రభుత్వం మరో 6 నెలల పాటు పొడిగించింది. ఈ వ్యవహారంలో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా టాటా, ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీని ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది. వారి సస్పెన్షన్ గడువు ముగియడంతో సస్పెన్షన్ ను సెప్టెంబర్ 25 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ముగ్గురు ఐపీఎస్‌లు అఖిల భారత సర్వీసు నిబంధనలను ఉల్లంఘించారనే అభియోగాలపై రివ్యూ కమిటీ సిఫారసు తర్వాత సస్పెన్షన్ ను పొడిగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.


STATEMENT OWNERSHIP AND
OTHER PARTICULARS OF "SHANMUKHAVELUGU"
FORM -IV (See Rule 8)

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Flot No 51, Near B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRAPRADESH, 523225. |
| 2. Periodicity of Publication | : | DAILY |
| 3. Printer's Name | : | OBULASETTY RADHAKRIHNA DASS |
| Nationality & Address | : | Indian<br>Flot No 51, Near B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRAPRADESH, 523225. |
| 4. Publisher's Name<br>Nationality & Address | : | OBULASETTY RADHAKRIHNA DASS<br>Indian<br>Flot No 51, Near B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRAPRADESH, 523225. |
| 5. Editor's Name<br>Nationality & Address | : | OBULASETTY RADHAKRIHNA DASS<br>Indian<br>Flot No 51, Near B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRAPRADESH, 523225. |
| 6. Name and Addresses of the individuals who own the News Paper and Partners of share holders holding more than one percent of the total capital | : | OBULASETTY RADHAKRIHNA DASS<br>Flot No. 51, Near B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM /ONGOLE (Dt), ANDHRAPRADESH, 523225. |

I, Obulasetty Radhakrishna Dass hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Obulasetty Radhakrishna Dass
Signature of Publisher

Date: 13-03-2025



## కేసులకు భయపడేది లేదు


స్పష్టం చేసిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల నియామావళిని అతిక్రమించారని,
అప్పటి ఎన్నికల కమిషన్ పెట్టిన కేసులకు
నోటీసులు అందజేసిన యర్రగొండపాలెం పోలీసులు

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# 90 ఏళ్ల కోనేరుకు ఎమ్మెల్యే కందుల సహకారంతో మహర్ధశ





కోనేటిని దగ్గరుండి అభివృద్ధి చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,
నూతన ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య
సర్వాంగ సుందరంగా కోనేరు నిర్మాణం
నేడు అత్యంత వైభవోపేతంగా తెప్పోత్సవం
తెప్పోత్సవం చూసేందుకు ఉవ్విళ్ళూరుతున్న భక్తజనం











**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 12)**

పొదిలి పట్టణంలోని శ్రీ పార్వతి దేవి సమేత నిర్మా మహేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో తెప్పోత్సవం నిర్వహించేందుకు 90 ఏళ్ల నాటి కోనేరును మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహాయ, సహకారాలతో ఆధునీకరించారు. 90 ఏళ్ల క్రితం పొదిలిలో తవ్విన కోనేరు అప్పట్లో కొన్ని అనివార్య కారణాలతో పాడుపడిపోయింది. 90 ఏళ్ల నుంచి ఆ కోనేరు మరుగున పడిపోయింది. ప్రభుత్వాలు మారాయి. నేతలు మారారు. అయినా వారిలో మాత్రం చలనం రాలేదు. ఆ కోనేరును పట్టించుకోలేదు. అయితే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 25 ఏళ్ల నుంచి రాజకీయాల్లోనే ఉన్నారు. ఒక పర్యాయం ఎమ్మెల్యేగా సైతం చేశారు. అయినా ఆయన కూడా కోనేరు అభివృద్ధికి పట్టించుకోలేదు. గత ఏడాది మేలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో పొదిలి పట్టణంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎలాగైన తాను శ్రీ పార్వతి దేవి సమేత నిర్మా మహేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 90 ఏళ్ల నుంచి మరుగున పడిన కోనేరును అభివృద్ధి పరిచి తెప్పోత్సవం ఘనంగా నిర్వహిస్తానని తన అనునయులతో చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 90 ఏళ్ల అతి పూరాతన కోనేరును ఆధునీకరించేందుకు కంకణం కట్టుకున్నారు.

### వొగ్గు వెంకట్రామయ్యను ఛైర్మన్‌గా చేసి

శ్రీ పార్వతి దేవి సమేత నిర్మా మహేశ్వరస్వామి దేవస్థాన ప్రతిపాదిత చైర్మన్‌గా వొగ్గు వెంకట్రామయ్యను ఎంపిక చేశారు. ప్రతిపాదిత ఛైర్మన్ వొగ్గు వెంకట్రామయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ తో కలిసి కోనేరు అభివృద్ధికి అతి తక్కువ సమయంలో విశేష కృషి చేసి నేడు తెప్పోత్సవానికి కోనేటిని సిద్ధం చేశారు. దాతల కొంత మేర సహకారం అందించారు. వేగంగా మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చారు. దీంతో కోనేరు నూతన శోభను సంతరించుకుంది. తనకు ఈ పదవి ఇచ్చిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన కుమారుడు యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డిలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. వారి ప్రోత్సాహంతోనే తాను శివాలయం అభివృద్ధికి అడుగులు ముందుకు వేస్తున్నానని తెలిపారు.

### దాతల సహకారంతో....

తెప్పోత్సవానికి గునుపూడి భాస్కర్, పేర్ల వెంకట శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల సహకారంతో పూర్తి చేశారు. ఈ క్రమంలో ఈనెల 13వ తేదిన తెప్పోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 13వ తేది రాత్రి 6.30 గంటల నుంచి శ్రీ పార్వతి దేవి సమేత నిర్మా మహేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కందుల నారాయణరెడ్డి మాట ఇస్తే తప్పరు, దాని కోసం ఎందాకైన వెళ్ళి సాధించి తీరుతారని పొదిలి వాసులు పేర్కొంటున్నారు. కాగా 90 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కోనేరు ఆధునీకరించిన తెప్పొత్సవం నిర్వహించడంతో పొదిలి పట్టణం పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో విరాజిల్లనుందని పలువురు సిద్ధాంతులు పేర్కొన్నారు.

# గృహ నిర్మాణదారులకు అదనపు ఆర్ధిక సహాయం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)**

జిల్లాలో గృహాలు ప్రారంభించిన ఆర్థిక ఇబ్బందులతో నిలిచిపోయిన గృహాలను తిరిగి నిర్మించుకునేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేయనుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ కొండెపి నియోజకవర్గంలో 2035, దర్శి నియోజకవర్గంలో 3229, గిద్దలూరు నియోజకవర్గంలో 2591, కనిగిరి నియోజకవర్గంలో 2646, మార్కాపురం నియోజకవర్గంలో 5027. ఒంగోలు నియోజకవర్గంలో 3811, సంతనూతలపాడు నియోజకవర్గంలో 2109, యర్రగొండపాలెం నియోజకవర్గంలో 3197 వెరసి మొత్తం 24,625 పక్కా గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అయితే వాటిని నిర్మించుకునేందుకు ప్రస్తుతం ఒక్కో గృహానికి రూ.1.80 లక్షలు కేటాయిస్తుండగా ఎస్సీ, బీసీలకు అదనంగా రూ.50 వేలు కలిపి రూ.2.30 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ తెగలు వారికి అదనంగా రూ. 75 వేలు కలిసి రూ.2.55 లక్షలు, చెంచులకు రూ.2.39 లక్షలకు గాను అదనంగా రూ.లక్ష కలిసి రూ.3.39 లక్షలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఇందులో షెడ్యూల్ కులముల వారికి బేస్‌మెంట్ నిర్మించుకుంటే రూ. 15 వేలు, కప్పు మట్టం వరకు రూ. 1 5 వేలు, ఆర్సీ కప్పు కొరకు రూ. 10 వేలు, పూర్తి చేయుటకు రూ. 10 వేలు చొప్పున మొత్తం రూ. 50 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే షెడ్యూల్ తెగల వారికి బేస్‌మెంట్ నిర్మాణానికి రూ. 22,500, కప్పు మట్టం వరకు రూ. 22,500, కప్పు కొరకు రూ. 15 వేలు, పూర్తి చేయుటకు రూ. 15 వేలు కలిపి మొత్తం రూ. 75 వేలు అదనపు సాయం రూపంలో అందనుందన్నారు. అలాగే చెంచులకు బేస్‌మెంట్ నిర్మాణానికి రూ. 30 వేలు, (తరువాయి 4లో...)



# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా పోలీసు అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
దొంగతనాల కట్టడితో పాటు చోరీ సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి
విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు, సిబ్బందికి అభినందనలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)**

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ముఖ్యంగా గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్, హత్య కేసులు, సాధారణ మరణాలు,పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్, ఎన్ఫోర్స్మెంట్, ఇతర కేసులతో పాటు డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్ సమీక్షించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితులు గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగ సొత్తు రికవరీ చేయాలని, అనుమానితుల వ్యక్తులను ఫింగర్ ప్రింట్ మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ సేకరించి తనిఖీ చేయాలన్నారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి భాదితులకు న్యాయం చేకుర్చాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా (డ్రోన్ కెమెరాలతో) పెట్టి కట్టడి చేయాలి. జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పీటీ వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు అందరూ తమ తమ పరిధిలో ఉన్న గ్రామాలను సందర్శించి అక్కడ ఎటువంటి శాంతి భద్రతల సమస్య ఎదురుకాకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తరచూ నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అలాంట (తరువాయి 4లో...)

# రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో విద్యుత్ వ్యవస్థ కీలక పాత్ర

వైసీపీ ప్రభుత్వ చర్యలతో
విద్యుత్‌శాఖకు రూ.1.29 లక్షల కోట్ల నష్టం
వస్త్ర పరిశ్రమలకు రాయితీ విషయాన్ని
సీఎం దృష్టికి తీసుకెళ్తాం
కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం పనులు వేగవంతం
ట్రాన్స్ ఫార్మర్ల దొంగలు, కొనుగోలుదారుల నుంచే
రికవరీకి చర్యలు
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 12)**

రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి శాసనసభలో బుధవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ 2019లో ఆంధ్రప్రదేశ్ ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని గుర్తు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో విద్యుత్ శాఖకు మొత్తంగా రూ.1.29 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. పీపీఏలను రద్దు (తరువాయి 4లో...)

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి








ప్రాంతాలలో పోలీసు అధికారులు విసిబుల్ పోలీసింగ్ ను పెంచి ముందస్తుగానే నేరాలను నియంత్రించాలి. పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా స్కూల్లు మరియు కాలేజీలో సెల్ఫ్ టెక్నానిక్స్ పై అవేర్నెస్ క్యాంపులు కండక్ట్ చేయాలని, ప్రతి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శక్తి టీం ఏర్పాటు చేయాలని, శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. శక్తి కాల్స్ పై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. కెమెరాలు, డ్రోన్ ల యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేసి ఏర్పాటు చేసే విధంగా చూడాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళలు, చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. ముండ్లమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేమపాడు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తుల వద్ద నాలుగు కేజీల గంజాయి గుర్తించి వారిని అరెస్టు చేసి 72 ట్రాన్స్ఫారం దొంగతనం కేసులోని ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన దర్శి సీఐ వై రామారావు, ముండ్లమూరు ఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ మహేష్, మరియాబాబు, కిరణ మహేష్, హెూంగార్డులు ఖాసీం, ఖాసి రాజు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్‌బి సీఐ దేవ ప్రభాకర్, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో విద్యుత్ వ్యవస్థ కీలక పాత్ర

చేయడంతో పాటు వీటీపీఎస్, కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్ల విస్తరణను వైసీపీ ప్రభుత్వం అడ్డుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.10,000 కోట్లతో ఇష్టానుసారం విద్యుత్ కొనుగోళ్లు చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్ వ్యవస్థను మరలా గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని 60 శాతం విద్యుత్ కొనుగోళ్లను తగ్గించామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. జెన్కో నుంచి రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిని చేశామని చెప్పారు. విద్యుత్ శాఖకు పూర్వ వైభవం సాధించే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు మంత్రి గొట్టిపాటి. రాబోయే రోజుల్లోనూ ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలను పెంచకూడదని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. కరెంట్ కోతలను తగ్గించి, రైతులకు తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 200 యూనిట్లలోపు వాడే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు కూడా ఉచిత విద్యుత్ పథకంతో ఎటువంటి బిల్లులు ఉండవని తెలిపారు.

**లైన్ మెన్ల కొరతను అధిగమిస్తాం...**

శాసనసభలో గౌరవ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా లైన్ మెన్ల కొరతను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఆధార్ కార్డ్ ఆధారిత విద్యుత్ కనెక్షన్ల విషయంలో వస్తున్న సమస్యలనూ పరిష్కరించి సరైన ఆధార్ కార్డు ఉన్న వారికి కనెక్షన్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. విద్యుదాఘాత ప్రమాదాల వలన నష్ట పోయిన వారికి అండగా ఉండటంతో పాటు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. లక్షలాది మంది ఆధారపడ్డ వస్త్ర పరిశ్రమకు విద్యుత్ రాయితీలను ఇచ్చే విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పునరుత్పాదక విద్యుత్ సంస్థలకు బ్యాంక్ రుణాల సౌకర్యంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రానికి భూకేటాయింపులు పూర్తయ్యాయని.. నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని వెల్లడించారు. అదే విధంగా ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో భూగర్భ కేబుళ్లను ఏర్పాటు చేయడంతో పాటు అధిక లోడ్‌లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించడానికి సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా చేపడుతున్నామని మంత్రి వివరించారు.

గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులు...

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతి చేసే విధంగా ప్లాంట్లను నెలకొల్పుతామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఆ దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు. అదే విధంగా ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాల నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. రైతుల నుంచి దొంగిలించిన ట్రాన్స్ ఫార్మర్లు సాధ్యమైనంత త్వరగా వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దొంగలు, వాటిని కొన్న వ్యాపారుల నుంచే ట్రాన్స్ ఫార్మర్లను రికవరీ చేస్తామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు.

# కేసులకు భయపడేది లేదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)

2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎన్నికల నియామావళిని అతిక్రమించారని ఎన్నికల కమిషన్ కేసు నమోదు చేసింది. అనంతరం 9 నెలల తర్వాత దానికి సంబంధించిన నోటీసులను ఎర్రగొండపాలెం పోలీసులు వైయస్ఆర్సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి నోటీసులు అందజేసింది. సంతకం పెట్టి నోటీసులు అందుకున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని, ఎప్పటి కేసులనో ఇప్పుడు తవ్వి తీసి వైసీపీ క్యాడర్‌ను నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తుందని అన్నారు. ఇటువంటి బెదిరింపులకు భయపడేది లేదని ప్రజా సమస్యల కోసం ప్రజల్లోనే ఉండి పోరాటం చేస్తామని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. చట్టపరంగా కేసులను ఎలా ఎదుర్కోవాలో తెలుసునని పేర్కొన్నారు.

# గృహ నిర్మాణదారులకు అదనపు ఆర్థిక సహాయం

కప్పు మట్టం వరకు రూ. 30 వేలు, కప్పు కొరకు రూ. 20 వేలు, పూర్తి చేయుటకు రూ. 20 వేలు చొప్పున మొత్తం రూ. లక్షల అదనపు సాయంగా అందిచనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అందరూ ఇంజనీరింగ్ అసిసెంట్లు, వార్డు ఎమినిటి సెక్రటరీలు తమ పరిధిలోని అందరూ గృహ నిర్మాణ లబ్ధిదానరులకు వ్యక్తిగతంగా కలిసి ప్రభుత్వం అందజేస్తున్న అదనపు సబ్సిడీ గురించి అవగాహన కల్పించాలన్నారు. అదనపు సబ్సిడీ గురించి సమస్యలు ఉన్న లబ్ధిదారులు సంబంధిత సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిసెంట్లు, వార్డు ఎమినిటి సెక్రటరీలు, లేదా మండలంలోని హౌసింగ్ సహాయక ఇంజనీరు, మండల అభివృద్ధి అధికారులను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం పక్కా గృహాల నిర్మాణానికి అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేసినందువలన లబ్ధిదారులైన జిల్లాలోని షెడ్యూల్ కులములు, షెడ్యూల్ తెగల, వెనుకబడిన తరగతులు, పివిజిటి చెంచు లబ్ధిదారులు గృహములు మొదలు పెట్టని వారు, మొదలు పెట్టి ఆర్థిక ఇబ్బందులు కారణంగా నిర్మాణం నిలుపుదల చేసిన వారు ప్రభుత్వం అందించే అదనపు సహాయం ఉపయోగించుకొని తమ గృహాలు నిర్మించుకోవాల్సిందిగా ఆమె చెప్పారు.

# కాకాణిని మించిన అష్టదరిద్రుడు లేడు

## తోడేరురెడ్డి జీవితమంతా అబద్ధాలమయం
## చేసిన పాపాలకు ఫలితం అనుభవిస్తూ...
## నిద్రలేని రాత్రులు గడుపుతున్న దరిద్రుడెవరో గోవర్ధన్‌రెడ్డి మనసాక్షికి తెలుసు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 12)

ఐదేళ్లు నేరాలు-ఘోరాలు చేసి ఇప్పుడేం సంబంధం లేదంటూ నంగనాచి కబుర్లు చెబుతున్నాడడని మాజీ మంత్రి కాకాణిపై తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు మండిపడ్డారు. రెండు రోజులు పోతే రామదాసుకండ్రిగలో 57 ఎకరాలు సొంతంచేసుకున్న వ్యక్తి తనకు అల్లుడు కాదని చెబుతాడేమోనన్నారు ఆయన చలోక్తులు విసిరారు. పొదలకూరులో మీడియాతో తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి తన జీవితంలో ఒక్క సారైనా నిజం చెప్పాడా అని ప్రశ్నించారు. గోవర్ధన్ రెడ్డి జీవితమే ఒక అబద్ధాల పుట్ట..జన్మలో నిజం చెప్పే అలవాటు ఆయనకు లేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో తనపై 18 అక్రమ కేసులు బనాయించారని మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిన్న అసెంబ్లీలో ప్రస్తావించారన్నారు. తోడేరు రెడ్డిలా మా నాయకుడు ఎప్పుడూ అబద్ధాలు చెప్పరు...నోటికి ఏది వస్తే అది మాట్లాడరు. ఇటీవల ఎన్నికల సందర్భంగా సోమిరెడ్డి దాఖలు చేసిన అఫిడవిట్ లో తనపై బనాయించిన 17 కేసులను చూపించారు. ఒక్క కేసును గతంలోనే హైకోర్టు క్వాష్ చేసింది. రికార్డెడ్ గా ఉన్న కేసుల వివరాలను అసెంబ్లీలో చెబితే ఇక్కడ కాకాణి ముఖం చిట్లించుకుని వీధి రౌడీలా నోటికొచ్చినట్టు మాట్లాడాడు. జెడ్పీ ఛైర్మన్‌గా, పదేళ్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తిలోని లక్షణాలు ఆయనలో కనిపించలేదన్నారు. ఓటమి నుంచి గోవర్ధన్ రెడ్డి ఇంకా బయటపడలేదు..ఆయన హావాభావాలు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అసెంబ్లీ సాక్షిగా నిన్న మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అక్షర సత్యాలు మాట్లాడారు. తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న అమరావతి రైతులను భోజనం తినకుండా అన్నంలో ఇసుక చల్లించడం వెనుక కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రమేయం లేదంట అన్నారు. రైతుల పేరుతో క్యూబిక్ మీటరుకు రూ1, చెల్లించి కనుపూరు చెరువులో నుంచి లక్షలాది క్యూబిక్ మీటర్ల మట్టి దోపిడీతోనూ సంబంధం లేదంట. సాక్షాత్తు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆయన పేరుతో సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి జరిగిన గ్రావెల్ దోపిడీతోనూ సంబంధం లేదంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రమేయం లేకుండా ఒంగోలు ఎంపీ సంతకం ఫోర్జరీ చేసే ధైర్యం ఎవరికి ఉందో, రుస్తుం మైన్ నుంచి వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమ రవాణాతోనూ సంబంధం లేదంటున్నారు. అక్రమ మైనింగ్ కు వ్యతిరేకంగా సత్యాగ్రహ దీక్ష చేపట్టిన సోమిరెడ్డి పైకి వందల మంది హిజ్రాలు, రౌడీలను పంపించడంలోనూ కాకాణికి సంబంధం లేదంట. కాకాణికి ఏ సంబంధం లేకపోతే రుస్తుం మైనింగ్‌లో భారీఎత్తున వెలుగుజూసిన అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలపై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి మంత్రిగా వ్యవహరిస్తూ సొంతూరికి పక్కనే భారీ ఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతుంటే ఏమీ సంబంధం లేకుండానే కళ్లు మూసుకుని కూర్చున్నాడా అన్నారు. సొంత నియోజకవర్గంలో ప్రభుత్వ అనుమతి లేకుండా వందల కోట్ల విలువైన సొత్తు దోపిడీ జరగడం తెలియకపోవడం, అందులో వాటా కోసం సోమిరెడ్డి ధర్నా చేశాడని చెబుతున్న గోవర్ధన్ రెడ్డి తాను మంత్రిగా అసమర్థుడని ఒప్పుకుంటాడా అన్నారు. పొదలకూరు మండలంలో వందల ఎకరాల భూముల రికార్డులను మార్చేసిన తహసీల్దార్లు స్వాతి, వీరవసంతరావు సస్పెండ్ అయ్యారు..వారితో అక్రమాలు చేయించింది గోవర్ధన్ రెడ్డి కాదా అన్నారు. ముగ్గురు అమాయకుల ప్రాణాలను బలితీసుకున్న ఎస్సై కరిముల్లాను పెంచి పోషించింది కాకాణి కాదా అని ప్రశ్నించారు. కాకాణి భూదాహానికి పొదలకూరు మండలంలో బలైపోయిన అధికారులు ఎందరు, ఇన్ని పాపాలు చేసిన గోవర్ధన్ రెడ్డిని దరిద్రుడు అనాలా..మా నాయకుడిని అనాలా అని అన్నారు. రామదాసుకండ్రిగలో అల్లుడి పేరుతో 57 ఎకరాలు కొట్టేశాడు..గట్టిగా మాట్లాడితే రేపో, ఎల్లుండో ఆ భూములు పొందిన వ్యక్తి తనకు అల్లుడే కాదని అయినా చెబుతాడమోనన్నారు. గత ఐదేళ్లు చేసిన పాపాలకు ఈ రోజు నిద్రలేని రాత్రులు గడుపుతున్న అష్ట దరిద్రుడెవరో కాకాణి గోవర్ధన్ రెడ్డి మనస్సాక్షికి తెలుసున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో తన కంటే అష్టదరిద్రుడు లేడని గోవర్ధన్ రెడ్డికి బాగా తెలుసు, మేము గోవర్ధన్ రెడ్డి కంటే ఎక్కువ మాటలు మాట్లాడగలం..కానీ మా నాయకుడు సోమిరెడ్డి మాకు విలువలతో కూడిన రాజకీయంలో నడిపిస్తున్నారన్నారు. వీధులకు ఎక్కి చిన్నాపెద్దా తేడాలేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడే సంస్కృతి మాలో లేదన్నారు. పొదలకూరు మండలానికి సాగు,తాగునీరు ఇచ్చి చరిత్రలో నిలిచిపోయే పనులు చేసిన మా నాయకుడిని దరిద్రుడు అంటే..నిద్రలేచి పాపపు పనులు చేసే కాకాణి అష్టదరిద్రుడు కాదా అని ప్రశ్నించారు.

## 104 వాహన సేవలకు నోచుకోని మోదుగులపాలెం మూడేళ్లుగా ఇదే తంతు




(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 12)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం మోదుగులపాలెం గ్రామ పంచాయతీలో మొదటగా 104 ఉంది. కానీ గత మూడేళ్లుగా 104 ను నిలిపివేయడం జరిగింది. వారి సొంత నిర్ణయాలతో మాకు నిలపేయడం జరిగింది అని మోదుగులపాలెం గ్రామస్తులు తెలియజేశారు. మోదుగులపాలెం గ్రామంలో 150 ఇల్లు ఉన్నాయి. ఇక్కడ 104 వాహనం రాక గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. 104 లేదని షుగర్ ,పేషెంట్లు 30 మంది, బీపీ పేషెంట్లు 25 మంది , తలనొప్పి అనే బాధ పడే వారు జరం అని చూపిచ్చుకునేవారు ఉన్నారు. కానీ 104 పెట్టిన రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉదాహరణగా 70, 80 ఓబీ జరుగుతుంది. కానీ ఇప్పుడు వారు చూపించుకోవాలనుకుంటే తల్లంపాడు సచివాలయం దగ్గరకి రావాలని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మేము 1.5 కిలోమీటర్లు నడిచి రావాలి. కావున ఇందుకు సంబంధించిన అధికారులును మా గ్రామం మీద దయ ఉంచి 104 ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## పార్లమెంట్‌లో ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 12)

ఢిల్లీలోని పార్లమెంటరీ వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ 15వ ఆవిర్భావ వేడులకను ఘనంగా నిర్వహించారు. దివంగత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం.గురుమూర్తి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సుపరిపాలన సాగిందన్నారు. తద్వారా ప్రజల గుండెల్లో వైఎస్సార్‌సీపీ నిలిచిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన పార్టీ నేడు 15వ వసంతంలో అడుగు పెడుతున్న ఈ రోజు మనమంతా గర్వించాల్సిన రోజు అని అన్నారు. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలబడి వైఎస్సార్‌సీపీ బలోపేతనికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, మేడా రఘునాథ రెడ్డి, అయోధ్య రామి రెడ్డి, గొల్ల బాబూరావు, గుమ్మా తనూజా రాణి పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ శాఖ నిర్లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 12)

పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభంపై వరకు చెట్ల తీగలు అల్లుకున్నాయి. దీంతో ఏ నిమిషంలో ప్రమాదం జరుగుతుందోనని రైతులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొరవారి సత్రం మండలంలోని మానెరి గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన పొలంలో ఇది కనిపిస్తుంది. వర్షాకాలంలో బాగా ఏపుగా పెరిగిన చెట్లతీగలు, ఇప్పుడు వేసవి సమీపిస్తుండడంతో ఎండు ముఖం పట్టి ఇంకా ప్రమాదకరంగా మారాయని రైతులంటున్నారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు. దీనికి సంబంధించిన అధికారులను పరిశోధన చేయవలసిందిగా కోరారు.

## నెల్లూరు పాలెం నుంచి ఉదయగిరి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

### 40 ఏళ్ల చరిత్రను అసెంబ్లీలో గుర్తు చేసిన కాకర్ల సురేష్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 12)

బుధవారం అసెంబ్లీ సమావేశాలలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ 40 ఏళ్ల చరిత్రను అసెంబ్లీలో గుర్తు చేశారు. జిల్లా హెడ్ క్వాటర్స్ నుంచి ఉదయగిరి వరకు 110 కి.మీ ఉంటుంది. అధ్యక్ష మాకు రోడ్డు సౌకర్యము కూడా అంతగా లేదు దయచేసి రవాణా శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి మా సమస్యని గుర్తించాలని తెలిపారు.నెల్లూరు పాలెం నుండి ఉదయగిరి రోడ్డును వెంటనే మరమ్మతులు చేసి దీనిని పూర్తి చేయాలని కోరారు. అలాగే సీతారాంపురంలో నీ ఒక క్రీడా భవనము పూర్తిగా వస్తుందని, సమయంలో తగిన నిధులు లేక ఆగిపోయింది. దాన్ని కూడా వెంటనే పూర్తి చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు

## వాణిజ్య రంగాల రక్షణకు చట్టాల ఏర్పాటు పై ఎంపీ మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)
దేశంలోని వాణిధ్య రంగాలకు చట్టాల అవసరం, ఏర్పాటుపై పరిశోధన, సర్వే, అధ్యయనం, ప్రస్తుత స్థితి, రక్షణ, చట్టాల ఏర్పాటుపై మద్దతు , అభ్యంతరాలు, కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానమిస్తూ దేశంలోని వాణిధ్య రంగాల రక్షణకు చట్టాల అవసరం, ఏర్పాటుపై చట్ట న్యాయ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో లా కమిషన్ ఆఫ్ ఇండియా సర్వే చేసిందని, వ్యాపార రంగ సేవలు, రహస్యాల రక్షణకు న్యాయవ్యవస్థ ప్రతినిధులు, విద్యావేత్తల, విదేశీ - భారత ప్రభుత్వ, పరిశ్రమల ప్రతినిధుల నుండి అభిప్రాయాలను ఆహ్వానించి సేకరించిందని తెలిపారు. సేకరించిన అభిప్రాయాల అనుసరించి, వాణిజ్య రంగాల ప్రత్యేక రక్షణ విధానంపై లా కమిషన్ 2024 మార్చిలో "ట్రేడ్ సీక్రెట్స్ అండ్ ఎకనామిక్ ఎస్పియో నెజ్" నివేదికను రూపొందించి వాణిజ్య రంగాలకు చట్టాల ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని తెలిపారు. వాణిజ్య రంగాల ప్రత్యేక రక్షణ విధానం - చట్టాలపై అవగాహన పెంపు చేసేందుకు 2023 జూలైలో సదస్సు నిర్వహించారని, దేశంలో పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించుచున్నారని కేంద్ర మంత్రి తెలిపారు.

## ఉలవపాడులో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 12)
మండల కేంద్రమైన ఉలవపాడులో బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలవపాడులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మువ్వెనెల జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు అందజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, మాజీ జడ్పిటిసి సభ్యులు కోటు కోటిలింగం, ఎంపీపీ ప్రతినిధి తిరుపతి (మోహన్ బాబు)యంపిటిసి రమణయ్య కో-అప్షన్ ఖాదర్ భాషా, మాజీ యంపిటిసి సుందరమ్మ , సుబ్బారావు వెలిచెర్ల చంద్రశేఖర్ , కోటు కోటయ్య, కట్టా శ్రీనివాసులు ,రత్నం అమ్మనబ్రోలు ,వెంగళరావు ,వేమూరు వెంకటేశ్వరు, దాసరి తిరుపాలు, మెండా కోటేశ్వరరావు ,యలమంద దస్తగిరి శివ,ప్రసాద్ వెంకటేశ్వర్లు, చంటి, జాలయ్య ,అనురాధ ,సుందరమ్మ ఆధ్వర్యంలో మహిళామణులు శ్రావణి, సౌజన్య, ధనలక్ష్మి, బుజ్జి, గొవిందమ్మ, దీనమ్మ, కాంతమ్మ, సుభరత్నం, ఈశ్వరమ్మ, తదితర మహిళలు,కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అందరూ కలిసివచ్చి కార్యక్రమాని జయప్రదం చేసినందుకు మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరపున మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

### రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం తనిఖీ చేసిన మండల ఏఓ వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 12)
మండలంలోని కూచిపూడి, అంకేపల్లి, సన్నమూరు గ్రామాలలో రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే తప్పనిసరిగా 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకుని ఉండాలని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు, విత్తనాల పంపిణీ, ఎరువుల పంపిణీ, పంట నమోదు మొదలగు పథకాలకు 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరని తెలిపారు. గ్రామంలో ఇంకా ఎవరైనా 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోనివాళ్ళు ఉంటే త్వరితగతిన వచ్చి నమోదు చేయించుకోవాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులకు రైతు విశిష్ట సంఖ్య నమోదులో పలు సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చిన్నబాబు, మణికృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డుకు దూరంగా గిరిజనులు

### గిరిజనుల అభ్యున్నతి పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది

### అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 12)
సర్వేపల్లి నియోజకవర్గంలోని పైనాపురం పంచాయతీలో రెండు గిరిజన కాలనీలున్నాయి. చిన్న సంఘం కాలనీలో 88 మందికి ఆధార్ కార్డులు, 60 కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు, 19 మందికి అర్హత ఉన్నా పింఛన్ రావడం లేదు. తోటపల్లిగూడూరు మండలం మాచర్లవారిపాళెం సచివాలయం పరిధిలో మాచర్లవారిపాళెం, మల్లికార్జునపురం ఉన్నాయి..రెండు గ్రామాల్లో కలిసి 180 మందికి ఆధార్ కార్డులు లేవని అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆధార్ కార్డులు లేక అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పేదలు దూరమవుతున్నారు. కలెక్టర్ తో పాటు ఐటీడీఏ అధికారులు, ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించాం. సచివాలయ ఉద్యోగులు ఐదేళ్లు కార్యాలయాలకు పరిమితమై ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు. పేదల కోసం ఒక్కో సచివాలయం పరిధిలో 11 మందికి ప్రభుత్వం ఉద్యోగాలిస్తే ప్రజల కనీస అవసరాలను పట్టించుకోరా అని ప్రశ్నించామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు లేని వారి వివరాలను సేకరించడంతో పాటు వారికి ఆధార్ నంబర్ జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సుమారు 40 వేల మందికి పైగా గిరిజనులున్నారు. ఆధార్ కార్డులు లేని వారిలో 90 శాతం మంది గిరిజనులేనని, ప్రతి పంచాయతీ పరిధిలో 100 శాతం మంది ఆధార్ కార్డులు పొందేలా లక్ష్యం పెట్టుకుని ముందుకెళుతున్నామన్నారు. అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కూడా పెద్దలు లాగేసుకుంటున్నారు. గత ఐదేళ్లలో గిరిజనులకు జరిగిన పొట్టి అన్యాయాలపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

## గొబ్బూరు, దేవరాజుగట్టులో రైతు విశిష్ట సంఖ్య పై తనిఖీ

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 12)
మండలంలోని వ్యవసాయ అధికారిని దేవరాజుగాటు, గొబ్బురును సందర్శించారు. గోబ్బూరు, దేవరాజుగట్టులో రైతు విశిష్ట సంఖ్య గురించి తనిఖీ చేసి అక్కడ ఉన్న రైతు సోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవలెను. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.

**రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు:** రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు పలు ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.






## మహిళా ఐక్య ఉద్యమాలు ఉధృతం చేద్దాం

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)
మహిళా ఐక్య ఉద్యమాలు ఉధృతం చేద్దామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు ఇచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఐద్వా జిల్లా కార్యాలయం యల్.బి.జి.భవన్ వద్ద సీనియర్ నాయకురాలు వై అంజనీదేవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ 1981 మార్చి 10,11,12 తేదీల్లో మద్రాసులో ఐద్వా మొదటి మహాసభ జరిగిందన్నారు. అప్పటి వరకు వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాల పేర్లతో వున్న మహిళా సంఘాలను ఆ మహాసభలో దేశవ్యాప్తంగా ఒకే సంఘం ఉండాలని తీర్మానించారు. ఆవిధంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడిందని అన్నారు. నాటి నుండి దేశవ్యాప్తంగా స్త్రీ పురుష సమానత్వం కోసం మహిళా హక్కుల సాధన కోసం మహిళా సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ఉందని, మహిళా చట్టాల అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. దేశ వ్యాప్తంగా చేసిన పోరాటాల ఫలితంగా కొన్ని హక్కులు, చట్టాలు సాధించు కున్నామని అన్నారు. భారత రాజ్యాంగం స్త్రీ , పురుషులకు సమానహక్కులు ఇచ్చిందని కేంద్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా హక్కులు కాలరాయబడుతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినటువంటి వాళ్లకు ప్రభుత్వాలే మద్దతు ఇవ్వడం సిగ్గుచేటైన విషయం అని అన్నారు. మనువాద భావజాలాన్ని నెత్తికెత్తుకున్న పాలకులు మహిళలను వంటింటికే పరిమితం చేసి సనాతన ధర్మాన్ని ముందుకు తెస్తా ఉన్నారని ఈ భావజాలానికి వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాల్లు యస్.కె నాగూర్ బి, బి రాజ్యలక్ష్మి, జి ఆదిలక్ష్మీ, కె రాజేశ్వరి, బి పెద్దగోవిందమ్మ, ఎస్ ఇంద్రజ్యోతి, పాల్గొన్నారు.

## గోరంట్ల శ్రీనివాస్‌కు తానా సాయం







(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, మార్చి 12)
మండలంలోని లింగంగుంట గ్రామానికి చెందిన గోరంట్ల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తానా సాయం అందించేందుకు ముందుకు వచ్చింది. శ్రీనివాస్ లివర్ ప్లాంటేషన్ చేయించుకునేందుకు దాదాపు 50 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. విషయం తెలుసుకున్న లింగంగుంట గ్రామానికి చెందిన ప్రస్తుత తానా అధ్యక్షుడు అడుసుమల్లి వెంకట్ తానా తరపున తొలి విడతగా 10 లక్షల 15వేల రూపాయలను ఇవ్వాలని నిర్ణయించారు. తానా మాజీ అధ్యక్షుడు, ఎన్ఆర్ఐ టిడిపి కన్వీనర్ కోమటి జయరామ్, లింగంగుంట వచ్చి గోరంట్ల శ్రీనివాస్‌కు చెక్‌ను అందించారు. ధైర్యంగా ఉండాలని, లివర్ ప్లాంటేషన్‌కు ఎంత ఖర్చు అయినా తాము ఇస్తామంటూ శ్రీనివాస్‌కు భరోసా ఇచ్చారు. కోమటి జయరామ్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు లింగంగుంట ఎంపీటీసీ మన్నం కృష్ణ కిషోర్ , ఏడుగుండ్ల పాడు మాజీ సర్పంచ్ మండల వెంకటస్వామి, మన్నం రాజశేఖర్, కామేపల్లి శ్రీనివాసరావు, మారెళ్ల వివేకానంద, పల్లెపు చంద్రశేఖర్, గ్రామ నాయకులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షీరాభిషేకం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)
కుమ్మరల ఆణి ముత్యం రామాయనాణి తెలుగులో రచాయించిన కవియాత్రి అతుకూరి మొల్లమాంబ జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జీవో 11.03.2025 జారీ చేశారు. కొండపి గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజగవర్గ శాలివాహన సాధికార కమిటీ ఉపాధ్యక్షులు ఆముదాలపల్లి గంగాధర్, డాక్టర్ ఆర్సిహెచ్ సుబ్బయ్య, రాజవరపు బ్రహ్మానందం, ఇజ్జగిరి కాసయ్య, పరేళ్ళ రాము, గుగుల్ల శ్రీను, శాలివాహన నాయకులు పాల్గొన్నారు.



## తనకు భద్రత పెంచండి

### కడప జిల్లా ఎస్పీని కలిసిన దస్తగిరి

### వైసీపీ నేతల నుంచి ప్రాణహాని ఉందని వెల్లడి

### వివేకా కేసులో సాక్షుల మరణాల పట్ల ఆందోళన



(షణ్ముఖ వెలుగు, కడప, మార్చి 12)
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ అప్రూవర్ గా మారిన డ్రైవర్ దస్తగిరి బుధవారం కడప జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లాడు. తనకు భద్రత పెంచాలంటూ ఎస్పీ అశోక్ కుమార్ కు వినతిపత్రం అందించాడు. తన ప్రాణాలకు ముప్పు ఉందని దస్తగిరి ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ గతంలో తనకు ఉన్న భద్రతను తగ్గించారని, వైసీపీ నేతల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఎస్పీకి తెలిపాడు. అసెంబ్లీలో కూడా ఈ విషయం చర్చకు వచ్చిందని, సాక్షుల వరుస మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నాడు. గతంలో కడప జైలులో డాక్టర్ చైతన్యరెడ్డి తనను బెదిరించారని కూడా దస్తగిరి తన వినతిపత్రంలో వివరించాడు. కొత్త ప్రభుత్వం తనకు భద్రత కల్పిస్తుందని భావిస్తున్నట్టు ఆశాభావం వ్యక్తం చేశాడు. గతంలో ఉన్న భద్రతనే ఇప్పుడూ కొనసాగించాలని కోరాడు.

**సాక్షుల మరణాలపై సిట్ ఏర్పాటు :** మరోవైపు, వివేకా హత్య కేసులో సాక్షుల అనుమానాస్పద మరణాలపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. 2019 నుంచి ఇప్పటి వరకు ఆరుగురు కీలక సాక్షులు మరణించడంతో వారి మరణాల వెనుక గల కారణాలను నిగ్గు తేల్చడానికి కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ సిట్ ఏర్పాటు చేశారు. జమ్మలమడుగు, పులివెందుల డీఎస్పీలతో పాటు ముగ్గురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు, 10 మంది కానిస్టేబుళ్లు ఈ సిట్‌లో ఉన్నారు. సాంకేతిక, ఫోరెన్సిక్ నిపుణులు కూడా సిట్ బృందంలో భాగస్వాములుగా ఉన్నారు. గత ఆరేళ్లలో వివిధ కారణాలతో మరణించిన ఆరుగురు సాక్షుల మరణాలు సహజమైనవా, కావా అనే కోణంలో సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్ బృందం ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటన ప్రారంభించింది. సాక్షుల మరణాల వెనుక ఉన్న రహస్యాలను ఛేదించడానికి సిట్ అధికారులు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో సమావేశమై విచారణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విచారణ ఏ విధంగా సాగించాలనే దానిపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. సిట్ అధికారులు ప్రాథమికంగా సాక్షుల వివరాలను సేకరిస్తున్నారు. మూడు రోజుల కిందట వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్న మృతిపై ఆయన భార్య సుశీలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆరేళ్లలో అనుమానాస్పదంగా మరణించిన సాక్షుల వివరాలను సిట్ లోతుగా విచారించనుంది.

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చిన కూటమి ప్రభుత్వం



**ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శ**

**లక్షల ఉద్యోగాలు ఇస్తామని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసింది**

**వైసిపి నాయకులు**

**ఒంగోలులో పెద్ద ఎత్తున యువత పోరు**

**భారీ ఎత్తున పాల్గొన్న వైసీపీ శ్రేణులు**






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)

పేద ఇంట్లో పుట్టిన ప్రతి విద్యార్థి గొప్ప చదువులు చదవాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్‌ను, వారి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగింపుగా అమ్మఒడి,విద్యా దీవెన, గోరు ముద్దలాంటి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్లాడని, అలాంటి పథకాన్ని కూటమి ప్రభుత్వం నీరుగార్చి విద్యార్థులకు చదువును దూరం చేస్తుందని ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమంలో భాగంగా నెల్లూరు బస్టాండ్ నుండి భారీ ఎత్తున ప్రదర్శనగా వచ్చి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం మీడియాతో వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. వారికి అందవలసిన ఫీజు రీయంబర్స్మెంట్ను విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వంవిద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల బాగుకోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నిటిని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తుంగలోతొక్కుతుందని అన్నారు. మొదటి విద్యా సంవత్సరానికి గాను 7000 కోట్లు విడుదల చేయాల్సిందిగా కేవలం 3900 కోట్లు మాత్రమే విడుదల చేశారని దీన్నిబట్టి చూస్తే విద్యార్థుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలో నిర్మాణం చేస్తే అందులో భాగంగా మార్కాపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారని,దానికి సంబంధించిన మెడికల్ సీట్లని వద్దని చెప్పిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మెడికల్ విద్యను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవాలని కూటమి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నారా లోకేష్ విద్యా వ్యవస్థను వీధుల్లోకి నెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా అరాచకాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. వీరి నిర్వాకం వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి భయపడుతున్నాయని అన్నారు. అనేక పార్టీలతో కూటమిగా కట్టి అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని ప్రజలు ఈ ప్రభుత్వ నిర్వాకాన్ని చూసి ఈ సడించుకుంటున్నారని అన్నారు. తనతోనే వెలుగొండ ప్రాజెక్ ప్రారంభమైంది తానే పూర్తి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి నిధులు విడుదల చేయకుండా ఏ మొహం పెట్టుకొని మార్కాపురం వచ్చారని ప్రశ్నించారు. విద్యార్థులకు లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుంటే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన దద్దమ్మ ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని విమర్శించారు. అధికారంలోకి వచ్చేప్రతిసారి అబద్ధాలు చెప్పి అధికారంకు వచ్చిన ప్రతిసారి అబద్ధాలు చెప్పటం చూస్తుంటే ప్రజలు అసహ్యంచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి, కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ,అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి చుండూరు రవిబాబు, కాకుమాను రాజశేఖర్, ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

**పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి**



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 12)

పల్నాడు జిల్లాలో విద్యార్థులకి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూటమి ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో "యువత పోరు" కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. యువత పోరుకు విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి భారీ స్పందన లభించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొస్తే.. దానికి వైఎస్ జగన్ ప్రాణం పోశారు. నిరుపేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివేందుకు జగన్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్లే కాలేజీలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు, నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు మోసం చేశారు. 17 మెడికల్ కాలేజీలు జగన్ స్థాపిస్తే వాటిని కూడా నిర్వీర్యం చేస్తున్నాడు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలన్నారు. కళ్లు ఉండి చూడలేని కబోధి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించి, విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ఒక్క పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి కృత్జతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరికి న్యాయ సహాయం అందేలా చూడాలి

**అధికారులకు సూచించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ప్రకాశం జిల్లా జైలును సందర్శించారు. మహిళా విభాగంలో మహిళలను వారి కేసుల గురించి, వారి కుటుంబ స్థితిగతులను, వారి పిల్లల ఆరోగ్యం చదువు గురించి కూడా ఆరా తీశారు. మహిళా ఖైదీలతో పాటు వారి పిల్లలు వుండడం గుర్తించి, ప్రతి ఒక్కరికి న్యాయ సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దీనిలో భాగంగా ఒక మహిళా ఖైది ఒకరు, గర్భిణిగా ఉండడం గుర్తించి తగిన మందులు అందించి, పుట్టబోయే బిడ్డకు,తల్లికి వైద్య సహాయం అందేలా చూడాలని తెలియజేశారు. మరొక మహిళా ఖైదీ 5 సంవత్సరాలు నిండి మానసికంగా శారీరకంగా ఎదుగుదలలేని బాలుడిని గుర్తించి, ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్, అంగన్వాడి వర్కర్ లను పిలిపించి సత్వరం గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం మరియు పిల్లలకు అందించే ప్రత్యేక ఆహారాన్ని గుడ్లను వారికి అందించి వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి ఆదేశించారు. మహిళా ఖైదీలు వారి పిల్లలకు సంబంధించిన అన్ని వివరాలు, స్కూలుకు వెళుతున్న సంగతులను సంబంధిత సిడిపిఓ వారి ద్వారా కమిషన్‌కు ఎంక్వైరీ చేసి రిపోర్టర్ అందజేయాలని ఆదేశించారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ ద్వారా ఖైదీల వివరాలు తెలుసుకుని వారికి తగిన సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిలో పి.వరుణరెడ్డి, సూపరింటెండెంట్ , వసంతరావు, జైలర్ , లీగల్ కం ప్రొఫెషన్ ఆఫీసర్ బి.రత్న ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కే ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.



# టీడీపీ నాయకురాలు షాపు దగ్ధం

**పెట్రోలు పోసి నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు**

**రూ.6లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా**

**ఒంగోలు నగరం 31వ డివిజన్‌లో ఘటన**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)

ఒంగోలు నగరం 31వ డివిజన్లోని విజయనగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం నాయకురాలు వల్లెపు తిరుపతమ్మకు చెందిన షాపును గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేశారు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెట్రోల్ పోసి తగలబెట్టారు. షాపులోని వస్తువులు కాలిపోయాయి. పక్కనే ఉన్న హీరో హోండా ద్విచక్ర వాహనం కూడా పూర్తిగా తగలబడిపోయింది. 6 లక్షల రూపాయలకు పైగా నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నగర నాయకులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఒంగోలు వన్ టౌన్ పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని ఈ ఘటన ఎలా జరిగిందో బాధితులని అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు తిరుపతమ్మ మీడియాతో మాట్లాడుతూ తాను గత కార్పొరేషన్ ఎన్నికల్లో 31 డివిజన్ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేశానని, అప్పటినుండి ఆనాటి అధికార వైసిపి నాయకులు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గతంలో రెండుసార్లు తన షాప్ పై దాడికి పాల్పడ్డారని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇక్కడ ఉండే వైసిపికి చెందిన కొంతమందిని మందలించి వదిలేసారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరావు మాట్లాడుతూ తిరుపతమ్మ పార్టీ తరఫున పోటీ చేసిన నాటి నుండి వైసీపీ చెందిన కొంతమంది రకరకాలుగా వేధిస్తున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలోనే కాకుండా, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పుడు కూడా దాడులకు పాల్పడుతూనే ఉన్నారన్నారు. వాటర్ ట్యాంక్ పెట్టుకుంటే దాంట్లో దిష్టి తీసిన నిమ్మకాయలు వేశారని చెప్పారు. దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర నాయకులు కొల్ల మదన్, వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.





## వికసిత్ భారత్ యూత్ కార్యక్రమంలో యువతీ, యువకులు పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 12)

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 లో 18 నుంచి 25 సంవత్సరం వయసు గల యువతీ, యువకులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఓ ఆనంద్ కోరారు. యువత వారి యొక్క ఆలోచనలు దేశాభివృద్ధికి వారికున్న ప్రణాళికను పంచుకోవటానికి ఈ యూత్ పార్లమెంట్ 2025 ఒక మంచి వేదిక , అవకాశంగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను కలెక్టరు వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆసక్తి గల యువతీ, యువకులు మై భారత పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకుని వికసీత్ భారత్ పై మీ ఆలోచన ఏంటో ఒక నిమిషం వీడియోని చిత్రీకరించి, వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ నెల్లూరు నోడల్ డిస్ట్రిక్ట్ పోర్టల్‌లో అప్లోడ్ చేయవలసిందిగా తెలియజేశారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 150 మందిని ఎంపిక చేసి జిల్లా స్థాయిలో మౌఖికంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై మూడు లేక నాలుగు నిమిషాలు మాట్లాడే అవకాశం కల్పిస్తారని అన్నారు. ప్రభుత్వం నియమించబడిన ఐదుగురు జ్యూరీ మెంబర్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు ప్రకారం పది మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటుకు పంపించడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురిని ఎంపిక చేసి పార్లమెంటులో ప్రధానమంత్రి మోడీ సమక్షంలో యువత ఆలోచన తెలియజేసుకోవడానికి జాతీయస్థాయిలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పూర్తి వివరాల కోసం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం (8187814140), నెహ్రూ యువ కేంద్ర డిస్టిక్ యూత్ ఆఫీసర్ డాక్టర్ ఏ మహేందర్రెడ్డి (99635 33440) సంప్రదించవచ్చునని తెలిపారు.

## నెల్లూరు సిటీలో వైఎస్సార్‌సీపీ ఉప్పెన పోటెత్తిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 12)

నెల్లూరు సిటీలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం అద్భుతంగా విజయవంతం అవుతుంది. ప్రత్యేకంగా నెల్లూరు సిటీ నుంచి భారీ సంఖ్యలో యువత విద్యార్థులు కార్యకర్తలు హాజరు కావడం విశేషమని పట్టణ వైసీపీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పిలుపుమేరకు బుధవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ప్రజలు వైఎస్ఆర్సిపి కార్యక్రమానికి హాజరు కావడం అద్భుతమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి పాలననే కొనసాగిస్తే రాబోయే రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అనే చెప్పడానికి ఈ యువత పోరు కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ అని హెచ్చరించారు.

## మరణించిన డిపిఓ సిబ్బంది కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)

జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మృతిచెందిన స్వర్గీయ ఓ సత్యం భార్య రజిని ప్రియకి బ్యాంకు అఫ్ బరోడా వారు పోలీస్ శాలరీ ప్యాకేజీ పథకం కింద అందించిన రూ.5,00,000 చెక్కును బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబం యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని, మీరంతా పోలీస్ శాఖలో భాగమని, వారికి ప్రభుత్వం నుండి అందవలసిన ఇతర అన్ని బెనిఫిట్స్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని, పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీపీఓ పి సెక్షన్ సూపెరింటెంట్ యాస్మిన్ భాను, బ్యాంకు అఫ్ బరోడా రీజినల్ మేనేజర్ ఎస్కే కిరణ్ రెడ్డి, ఆర్‌బీడీఎం డి.అశోక్ కుమార్, మార్కాపురం బ్రాంచ్ మేనేజర్ పి.వెంటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్ల కేబుల్స్ చోరీ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 12)
స్థానిక గొరిసెలేరు సమీప ప్రాంతాల్లో సుమారు పది వ్యవసాయ మోటార్ల వద్ద కేబుల్ వైర్లను దొంగలు కత్తిరించుకొని పోతున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ దొంగతనాలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు ఈ విషయాన్ని గమనించారు. సబ్ మెర్సిబుల్ మోటర్ నుంచి మెయిన్ బోర్డ్ వరకు ఉండే కేబుల్ కట్ చేసి ఉండటాన్ని గమనించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మొత్తం 15 మోటర్లు వరకు లెక్క తేలేయని బాధిత రైతులు తెలిపారు, కొన్ని సోలార్ మోటార్ల వద్ద వైర్లు కట్ చేశారని, వీటి విలువ దాదాపు ఒక్కొక్క రైతుకు పదివేల రూపాయలు వరకు నష్టం ఉంటుందని వారి బాధను వ్యక్తం చేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ అసలే వేసవికాలం సరైన సమయంలో పంటలకు నీరు పెట్టాల్సిన అవసరముందని ఈ సమయంలో ఇలా జరగడం వల్ల నీరు పెట్టలేక దిగుబడి తగ్గి రైతులకు నష్టం వస్తుందన్నారు. అసలే మిర్చి పంటకు తగిన ధర లేదని బాధపడుతుంటే దానికి తోడు ఇలాంటి దొంగతనాలు జరుగుతుంటే మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టే అని వారు బాధపడుతున్నారు, దీనిపై పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకొని న్యాయం జరిగేటట్టు చూడాలని వారు కోరుతున్నారు.

## భూముల పున : పరిశీలన తప్పులు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)
నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పున: పరిశీలన ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి జిల్లాలో జరుగుచున్న నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పున పరిశీలన ప్రక్రియ పురోగతిపై మండలాల వారీగా రెవెన్యూ అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పూర్తిస్థాయిలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పున:పరిశీలన జరగాలన్నారు. ఈ ప్రక్రియ పై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, సత్యనారాయణ, తహసీల్దార్లు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)
ఒంగోలులో గురువారం ఉదయం 11 గంటలకు ఒంగోలులోని ఎంసీఏ భవనం నందు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్, జర్నలిస్ట్ యూనియన్ ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్, జర్నలిస్ట్ అధ్యక్షుడు ఉబ్బా అశోక్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఈజేయు రాష్ట్ర నాయకులు మేకపాటి మాల్యాద్రి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క సభ్యులు పాల్గొనాలని ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఉబ్బా అశోక్ బాబు తెలిపారు.

## చెరుకురు గ్రామంలో పొగాకు క్షేత్ర దినోత్సవం




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 12)
పొగాకు బోర్డు వేలం కేంద్రం పరిధిలోని చెరుకురు గ్రామంలో సిరి, ఎఫ్‌సీఆర్-15 వంగడాల మద్య ఉత్పత్తి, నాణ్యత లో పోలిక అనే అంశం మీద రైతులకు , సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి ఎం కిరణ్ మాట్లాడుతూ అడుగు ఆకులు వదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయంలో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలి అన్నారు. గ్రేడింగ్ సమయంలో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్థాలను అందులో వేయాలని చెప్పారు. బారన్ లో కురోమీటర్ వాడాలని, దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. బ్యారెన్ లో క్యురింగ్ సమయంలో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ క్యూరింగ్‌ల వారీగా పొగాకు మండెలు పెట్టుకోవాలి అని, ఈ సంవత్సరం గ్రేడ్‌లు వారీగా మార్కెట్ ఉంటుంది కాబట్టి బేల్స్ కూడా అలానే కట్టుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస రావు, పోలిశెట్టి కంపెనీ ప్రతినిధి శ్రీ శేఖర్ పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశలోనే వ్యాధులు గుర్తించాలి

### వైద్యాధికారులకు, స్టాఫ్ నర్సలకు శిక్షణలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)
ఈ నెల 12న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో రంగరాయుడు చెరువు వద్ద ఉన్న పశుసంవర్ధకశాఖ మీటింగ్ హాల్ ఒంగోలు నందు వైద్యాధికారులకు, స్టాఫ్ నర్సలకు ఓరల్ కన్ను,చెవి ,ముక్కు,నాలుక అత్యవసర చికిత్స, వృద్ధాప్య రక్షణపై శిక్షణా ఇవ్వటం జరిగింది. కార్యక్రమును ఉద్దేశించి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్యాధికారులు ప్రతిరోజు వారి ప్రాథమిక ఆరోగ్యకేందం పరిధిలో ప్రజలకు వివిధ అంశములపై ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి సకాలంలో సరైన చికిత్సను అందించినట్లయితే, ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారని తెలిపారు. శిక్షణ సమయంలో నిపుణులు అయిన శిక్షకులు అందించే సూచనలను, సలహాలను విధిగా పాటించి వారి పరిధిలోని సిబ్బందికి శిక్షణ ఇవ్వలసినదిగా తెలిపారు. ఈ శిక్షణలో మానసిక ఆరోగ్యం నాడీ సంబంధిత వ్యాధులపై వైద్యాధికారులకు శిక్షణ ఇవ్వటం జరిగింది. వైద్యాధికారులు శిక్షణ అనంతరం వారి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని సిబ్బందికి మానసిక వ్యాధులతో బాధపడుచుకున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సాధారణ ప్రసవములు నిర్వహించాలని, ప్రసవ వివరములను డాక్టర్ యన్.టి.ఆర్ వైద్యసేవ పోర్టల్ నందు నమోదు చేయవలెనని ఆదేశించారు. అదేవిధముగా ప్రతి ప్రాథమిక ఆరోజికేంద్రము నందు శస్త్ర చికిత్సలు నిర్వహించవలెనని తెలిపారు. డిపియంఓ డాక్టర్ టి వాణిశ్రీ మాట్లాడుతూ ఈ శిక్షణకార్యక్రం మూడు బ్యాచ్ లకు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి బ్యాచ్ నందు అరవై మంది మంది వైద్యాధికారులకు, స్టాఫ్ నుర్సులకు పైన పేరుకున్న అంశములపై శిక్షణ ఇవ్వటం జరుగుతుందని శిక్షణకు అందరు తప్పకుండా అందరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రములో టి.ఓ.టి డాక్టర్ సువర్ణ రాజు, డాక్టర్ హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వాహనాలను మంచి కండిషన్‌లో ఉంచుకోవాలి

### పోలీస్ వాహనాల పనితీరు, వాటి నిర్వహణను పరిశీలించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)
పోలీస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం నందు ఉన్న పలు రకాల పోలీసు వాహనాలను, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకి , పోలీస్ అధికారులకు కేటాయించిన వాహనాల పనితీరును, వాటి నిర్వహణను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పరిశీలించి పోలీస్ అధికారులకు, డ్రైవర్ సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. శాంతి భద్రతలను కాపాడుకోవడంలో పోలీసు వాహనాలు ఎంతో ముఖ్యమని, రాత్రి వేళ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరంగా తిరగాలన్నారు. వివిధ పోలీసు స్టేషన్లకు సంబంధించిన వాహనాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, కండీషన్‌లో ఉంచుకోవాలని, పోలీసు స్టిక్కర్స్, అత్యవసర హారన్ మొదలైనవి సక్రమంగా అమర్చుకోవాలని, రిపేరు డెంటింగ్ వస్తే వెంటనే చేయించాలని, డ్యూటీలోని డ్రైవర్లు నీట్ టర్న్ ఔట్ యూనిఫారం కలిగి ఉండాలని ఎస్పీ గారు





సూచించారు. పోలీస్ అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా చూసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో మాత్రమే సైరన్ ఉపయోగించాలని, వాహనాన్ని అతి వేగంగా నడపరాదు. పోలీస్ వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, వాహన నిర్వహణ, పనితీరు, కేటాయింపు పట్ల శ్రద్ధ వహించాలని, మున్ముందు కూడా వాహనాలను జాగ్రత్తగా చూసుకోవాలని ఎంటి సెక్షన్ సిబ్బందిని ఆదేశించారు. ఎస్పీ వెంట ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ రమణ రెడ్డి, ఏఎంవీఐ ధర్మవేంద్ర, ఎంటి సెక్షన్ సిబ్బంది ఉన్నారు.

## వీఐపీ, వీవీఐపీ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్‌లు పలు సూచనలు తెలిపిన ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)
ముఖ్యమైన, ప్రముఖుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. పోలీస్ శాఖలలో విధులు నిర్వహిస్తున్న పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్‌లకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖుల, అత్యంత ప్రముఖుల వద్ద వారి యొక్క వ్యక్తిగత భద్రత నిర్వహించే పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తమను తాము రక్షించుకుంటూ, తాము రక్షణ కల్పించవలసిన ప్రముఖులకు ఎలాంటి ప్రమాదం లేకుండా వారికి భద్రత అందించాలన్నారు. ప్రముఖ వ్యక్తులకు అహర్నిశలు వెన్నంటే ఉంటూ రక్షణ కల్పించవలసిన బాధ్యత పిఎస్‌ఓలదేన్నారు. అదేవిధంగా స్థానిక పోలీసులతో సత్సంబంధాలను కొనసాగిస్తూ ఎప్పటికప్పుడు స్థానిక సమాచారాన్ని సేకరించుకోవాలన్నారు.

ఇటీవల కాలంలో ప్రముఖుల భద్రతలో చోటు చేసుకున్న అంశాలు, భద్రతా లోపాలు గూర్చి తెలుసుకుంటూ అలాంటి వాటికి ఆస్కారం లేకుండా పూర్తిస్థాయిలో విధులు ఏ విధంగా నిర్వర్తించాలో అనే అంశాలను జిల్లా ఎస్పీ వివరించారు.

క్రమం తప్పకుండా శిక్షణ పొందాలని, శిక్షణ ద్వారా ఆయుధాలను ఉపయోగించడంలో నైపుణ్యం, ఆత్మరక్షణ మెరుగుపడుతుందని, నీట్‌గా యూనిఫాం కలిగి ఉండాలన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ రమణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీద రవిచంద్రయాదవ్‌ను కలిసిన టీడీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 12)
నూతనంగా శాసన మండలి సభ్యులుగా ఎన్నికైన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బీదా రవిచంద్ర యాదవ్‌ని కలసి శుభాకాంక్షలు తెలిపారు టీడీపీ నెల్లూరు రూరల్ పరిశీలకులు, గుమ్మా గంగరాజు, ఒంగోలు టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి, నరాల వెంకటనారాయణ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలకు రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

### ఏడిఏ బాలాజీ నాయక్






(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 12)
స్థానిక మద్రిపూడి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దరిశి సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులంతా 11 అంకెల విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలని తెలియజేశారు. ముందుగా పీఎం కిసాన్ లబ్ధిదారులు 11 అంకెల విశిష్ట సంఖ్యను కలిగి ఉండడం వలన తదుపరి విడత నగదు సక్రమంగా జమ అవుతాయని తెలియజేశారు. రబీ సీజన్ లో పంట నమోదు చేయించుకున్న రైతులు రైతు సేవా కేంద్రాలలో సామాజిక తనిఖీ నిమిత్తం జాబితాలను ప్రదర్శించడం జరిగిందని, ఏవైనా తప్పులు ఉన్నచో సవరణలు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు తక్కువ ధరకు కందులను దళారులకు అమ్ముకోవద్దని ప్రభుత్వ మద్దతు ధరకు క్వింటాల్ రూ.7550 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని రైతులకు తెలియజేశారు. అనంతరం క్షేత్ర పర్యటన చేసి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ, ఫిషరీస్ అసిస్టెంట్ మణికంఠ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలి

## శక్తి యాప్ సిబ్బంది పనితీరును తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)

జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్ అత్యవసర సేవలు అందిస్తున్న శక్తి యాప్ పనితీరు, వివరాలను గురించి సిబ్బందిని ఆరా తీసారు. జిల్లా ఎస్పీ స్వయంగా తన ఫోన్ నుండి వీడియో ఎస్‌వోఎస్‌కు కాల్ చేసి సిబ్బంది కాల్ రిసీవ్ చేసుకొని సంబధిత పోలీస్ స్టేషన్ల ఎమర్జెన్సీ రెస్పాన్స్ యూనిట్ సిబ్బంది ఎలా అప్రమత్తం చేస్తున్నారో స్వయంగా పరిశీలించారు. అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. మహిళలు,చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ ఫిర్యాదులు, ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కోసం శక్తి యాప్ వినియోగిస్తుంటారని, సిబ్బంది తక్షణమే స్పందించి ఆ కాల్స్‌ను దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేస్తే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి వారికి తక్షణ సహాయం అందిస్తారని, సమాచారం చేరవేయడంలో ఎటువంటి జాప్యం, నిర్లక్ష్యం వహించినా సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది నిత్యం అప్రమత్తంగా అంకిత భావంతో చురుగ్గా, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఒంగోలులోని ప్రకాశం భవనం వద్ద జరుగుతున్న ధర్నాను సాంకేతిక పరిజ్ఞానంతో వీడియో వాల్ ద్వారా అక్కడ పరిస్థితులను జిల్లా ఎస్పీ పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐసీసీఆర్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన ఏపీఐఐసీ చైర్మన్



(షణ్ముఖ వెలుగు, సత్యవేడు, మార్చి 12)

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనా సంస్థ (ఏపీఐఐసీ) చైర్మన్ ఎం.రామరాజు శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ డైరెక్టర్ ముకుంద రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. రామరాజు ఎంతో ఆసక్తితో శ్రీసిటీలోని వివిధ అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం శ్రీసిటీ పరిసరాల్లో పర్యటించి పారిశ్రామిక కార్యకలాపాలను వీక్షించారు. పెప్సికో పరిశ్రమను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. రామరాజు పర్యటనను తాము గౌరవప్రదంగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఏపీఐఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇది మొట్టమొదటి శ్రీసిటీ సందర్శన కాగా, ఆయన పరిశీలనలు, సూచనలు తమకెంతో విలువైనదంటూ తన సందేశంలో పేర్కొన్నారు. ఏపీఐఐసీ చైర్మన్‌తో పాటు ఏపీఐఐసి జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## ఉప్పలపాడు, తెల్లబాడులలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మార్చి 12)

మండలంలోని ఉప్పలపాడు, తెల్లబాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం వరి, మొక్కజొన్న, మిరప పంటలును క్షేత్ర సందర్శన చేసి, రైతులకు సాగులో మెళుకువలను తెలిపి, సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఉప్పలపాడు రైతు సేవా కేంద్రం వద్ద రబీ-2025 సీజన్ పంట నమోదు సాగుదారుల ముసాయిదా జాబితాలుపై సామాజిక తనిఖీ కొరకు చేపట్టిన గ్రామ సభ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలో ఈ- క్రాప్ నమోదు వివరాలతో కూడిన రైతుల జాబితాను,అందిన ఫిర్యాదులను చదివి,పంట నమోదు వివరములు సవరణకు చర్యలు తీసుకున్నట్లు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు యస్.తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్రడక్షన్ టూ క్రిప్టోగ్రఫీ అంశంపై ఉపన్యాసం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ సిహెచ్ మాణిక్యరావుచే ఇంట్రడక్షన్ టూ క్రిప్టోగ్రఫీ అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేయబడింది. 28 ఏళ్ల అధ్యాపక అనుభవం, పరిశోధనాత్మక అనుభవము కలిగిన మాణిక్యరావు వారి అనుభవమును, పరిశోధనాత్మకతను క్రోడీకరించి గణిత శాస్త్ర అనువర్తనాలు క్రిప్టోగ్రఫీలో ఏ అంశాలలో విస్తరించి ఉన్నాయో చాలా వివరముగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో ఉపన్యాసమును ఆలకించి క్రొత్త విషయములను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి , గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే. కేజీయ, అధ్యాపకురాలు బి శ్రావణి పాల్గొన్నారు. జెయన్ సురేష్ కుమార్ ఈ కార్యక్రమానికి టెక్నికల్ విషయాలలో సహకరించారు.

## జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుగా గడ్డం కవిత ఏకగ్రీవంగా ఎన్నిక



ఒంగోలు, మార్చి 12) టంగుటూరు మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గడ్డం కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఒంగోలులోని టిటిడిసి కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలి ఎన్నిక జరిగింది. 38 మండలంలోని మండల



సమాఖ్య అధ్యక్షురాలు ఆఫీస్ బేరర్స్ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు, ఎన్నికల అధికారిగా రాచర్ల ఎపియం రమేష్ బాబు, లీగల్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య ఎన్నికల ప్రక్రియ జరిపించారు.అంతక ముందు జిల్లా సమాఖ్య మహాసభ జరిగింది. ఈ సభకు మాజీ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గోవిందమ్మ అధ్యక్షతన జరిగింది. అనంతరం నూతన కమిటీని ఘనంగా శాలువాతో సన్మానించారు.

## విజన్ ఉన్న లీడర్ చంద్రబాబునాయుడు

## ఎన్ఆర్ఐ, టిడిపి కన్వీనర్ కోమటి జయరామ్



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, మార్చి 12)

విజన్ ఉన్న లీడర్ చంద్రబాబునాయుడు అని ఎన్ఆర్ఐ, టిడిపి కన్వీనర్ కోమటి జయరామ్ కొనియాడారు. అందుకే అమెరికాలో టిడిపికి అత్యధిక సంఖ్యలో జనాదరణ ఉందన్నారు. మద్దిపాడు మండలం లింగంగుంట గ్రామానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో దాదాపు ఆరు వేల మంది ఎన్ఆర్ఐలు రాష్ట్రానికి వచ్చి చంద్రబాబు కోసం పని చేశారన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు సహకరించినట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ఎన్నికల సమయం నాటికి తాను అమెరికాలో టిడిపి పార్టీ కో ఆర్డినేటర్‌గా వ్యవహరించానని, ఎక్కువమంది పార్టీలో భాగస్వామ్యం అయ్యారన్నారు. గత వైకాపా ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను చూసిన ఎన్ ఆర్ఐలు తాము ఎక్కడ మీటింగ్ పెట్టినా 600 మంది వరకు వచ్చేవారని, వీరిలో ఎక్కువ మంది మహిళలు ఉన్న విషయాన్ని జయరామ్ గుర్తు చేశారు. అమెరికాలో టిడిపి స్ట్రాంగ్ గా హొల్డ్ అయిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలంతా ప్రశాంతంగా ఉండాలని, బాగుండాలని ఎన్ ఆర్ ఐ లంతా కోరుకుంటున్నారన్నారు. అలాగే జూలై 3, 4, 5 తేదీల్లో తానా సభలు డెట్రాయిడ్ లో జరగ నున్నట్లు తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్ వెల్లడించారు. ఈ సభలను విజయవంతం చేసేందుకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా వైసీపీ

# 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, మార్చి 12)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలో వైసీపీ 15వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు జోరుగా నిర్వహించారు. ఆర్‌టీసీ బస్టాండ్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకొని జెండా కొట్టారు. దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డిని స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను, రాష్ట్రానికి అందించిన అభివృద్ధిని గురించి ప్రస్తావించారు. ప్రత్యేకంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అమలైన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ, ఆయన ఆకాంక్షలను సీఎం జగన్‌మోహన్ రెడ్డి కొనసాగించిన విధానాన్ని ప్రశంసించారు. ఈ వేడుకల్లో దబ్బల శ్రీమంత్ రెడ్డి సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ వైభవాన్ని చాటిచెప్పారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలు "జై వైయస్ఆర్ కాంగ్రెస్" అంటూ నినాదాలు చేస్తూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, వైసీపీ నైతిక విలువలను కొనసాగిస్తూ, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల వల్ల పార్టీ ప్రజాదరణ పొందిందని, అదే విధంగా భవిష్యత్తులోనూ ఈ సేవా మార్గంలో ముందుకు సాగుతుందని నాయకులు తెలిపారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదు

**ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ కుమార్**



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 12)**

యర్రగొండపాలెం మండలంలో పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ కుమార్ ఆరోపించారు. బుధవారం యుర్రగొండపాలెం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఎన్ఫోర్సుమెంట్ డిటి రాధాకృష్ణకు రేషన్ డీలర్లపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య నగర్కు గత మూడు నెలలు నుంచి రేషన్ బండి రావడం లేదని తెలిపారు. డీలర్ల దగ్గరకు వెళ్లి బియ్యం ఇవ్వమని అడిగితే స్టాక్ అయిపోయాయని వెనుకకు పంపుతున్నారని చెప్పారు. దీంతో పేదలు అధిక ధరలు పెట్టి బియ్యం కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితి మండలంలోని చాలా గ్రామాల్లో ఉన్నట్లు పేదలు చెబుతున్నట్లు వివరించారు. పేదలకు న్యాయంగా పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యన్ని పక్కదారి పట్టించడంలో గల అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి వస్తుందని చెప్పారు. ఎన్ఫోర్సుమెంట్ డీటి రాధాకృష్ణ మాట్లాడుతూ విచారించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)**

పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షా సామగ్రి , వారి తరగతి యొక్క గ్రూప్ ఫోటోలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంతపేటలోని డి ఆర్ ఆర్ ఎం ఎం హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అదే పాఠశాలలో చదువుకున్న 1984 -85 టెన్త్ క్లాస్ బ్యాచ్ పరీక్షా సామాగ్రిని, విద్యార్థిని, విద్యార్థులకు గ్రూప్ ఫోటో ఫ్రేములు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షునిగా పాఠశాల హెడ్మాస్టర్ వెంకట్రావు, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు ఈపూరు శివప్రసాద్, ఊతకోలు శ్రీనివాసరావు, సాంబయ్య, శేఖరు, శేషగిరి,రత్న వర కుమార్, మాగులూరి సుధాకర్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము 84- 85 బ్యాచ్ వారు విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామగ్రిని ఇతర మెటీరియల్ను అందజేస్తూ ఉంటారు. చదువుకున్న పాఠశాలకు ఇటువంటి సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులను అభినందిస్తున్నాను అని అన్నారు. పూర్వ విద్యార్థి శివప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏడాది మా క్లాస్మేట్స్ అందరి సహకారంతో 2012 నుంచి ఇప్పటివరకు నిర్విఘ్నంగా చేస్తూ ఉన్నాము. మా బ్యాచ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ఉంటాము అని ఊతకోలు శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు కూడా పరీక్షా సామాగ్రిని అందుకొని పెద్దలు ఇచ్చినటువంటి ఆశీర్వాదం తీసుకొని ఆనందంగా ఉన్నారు. వచ్చిన పెద్దలు ఉపాధ్యాయులు అందరూ కూడా విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో పరీక్ష అందు విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చావలి రమణయ్య , సురేష్, రాజ్యలక్ష్మి, శ్రీను, రమేష్, ఇతర ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## చంద్రబాబు బీసీల పక్షపాతి ఆముదాలపల్లి గంగాధర్

**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 12)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని నియోజకవర్గ శాలివాహన సాధికార కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి గంగాధర్ అన్నారు. మండల కేంద్రమైన కొండపిలో బుధవారం శాలివాహన సాధికార కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమంపై ఇచ్చిన పలు హామీల్లో కూటమి ప్రభుత్వం కుమ్మరుల ఆణిముత్యం రామాయణాన్ని తెలుగులో రచించిన కవయిత్రి ఆతుకూరి మెల్లమాంబ గారి జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడానికి జీవో విడుదల చేయడం మంచి పరిణామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి శాలివాహన సాధికారక కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ సుబ్బయ్య, రాజవరపు బ్రహ్మానందం, ఇజగిరి కాశయ్య, మారెళ్ళ రాము, గుగ్గుల శీను తదితరులు ఉన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడంపై దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. మార్కెట్లు ,దుకాణాల వద్ద ఇందుకు అవసరమైన ప్రత్యామ్నాయాలు కల్పించాలని చెప్పారు. బుధవారం అమరావతి సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర, ఈ నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ సేవలు ప్రజలకు సమర్ధంగా అందిచడం, పీ-4 సర్వే పై ఆయన సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణతో కలిసి తన క్యాంప్ కార్యాలయం నుంచి కలెక్టరు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీఎస్ సమీక్ష అనంతరం ఆయా అంశాలపై అధికారులతో కలెక్టరు చర్చించారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15వ తేదీన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని సమర్ధంగా నిషేధించాలనే ఇతి వృత్తంతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం అదేశించిందన్నారు. కావున ఈ దిశగా ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేలా వివిధ స్థాయిలలో ప్రజాప్రతినిధులను, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని కలెక్టరు దిశా నిర్దేశం చేసారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడంతోపాటు వాటికి ప్రత్యామ్నాయంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే క్లాత్, జ్యూట్ సంచులను ప్రమోట్ చేయాలని చెప్పారు. ఈ నెల 24,25 తేదీలలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉన్నందున శాఖల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల లక్ష్యాలు - పురోగతి, జిల్లాల వారీగా ప్రత్యేక అంశాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లు తయారు చేయాలని అధికారులను కలెక్టరు అదేశించారు. ఈ నెల 17వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉన్నందున ఆయా పరీక్షా కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు భద్రతా పరంగా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ, రెవెన్యూ మ్యుటేషన్లు- కరెక్షన్లు, పారిశుధ్యము ప్రతి రోజు చెత్త సేకరణ, ఆసుపత్రులు, దేవాలయాలలో ప్రజలకు అందిచే సేవల విషయంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని, ప్రజలతో సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించేలా పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు కలెక్టరు స్పష్టం చేసారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ఈ బాలశంకరరావు, సీపీవో డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో చిరంజీవి, డీఎంహెచ్వో టి.వెంకటేశ్వర్లు, డీసీహెచ్ఎస్ సూరిబాబు, డీపీవో జి.వెంకట నాయుడు, డీఆర్డీఏ పీడీ నారాయణ, డీడబ్ల్యూఎంఏ ఏపీడీ వందర్ మాన్, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాష, విద్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ మంచినీరు, టిడ్కో ఇళ్ల పూర్తికి చీఫ్ విప్ జీవీ విజ్ఞప్తి

**అసెంబ్లీలో మున్సిపల్ వ్యవహారాల పై చర్చ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ**



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 12)**

గత తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్రం సహకారంతో ప్రారంభించి, జగన్ ప్రభుత్వం ఆగిపోయిన మంచినీటి పథకాలు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. పల్నాడు జిల్లాలోనే వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్ల, చిలకలూరిపేట సహా అనేక పట్టణప్రాంతాలు వాటి పూర్తి కోసం ఎదురు చూస్తున్నాయని, వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం అసెంబ్లీలో మున్సిపల్ వ్యవహారాలపై జరిగిన చర్చ సందర్భంగా ఈ విషయాలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు చీఫ్విప్ జీవీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కేంద్రమంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు సహకారంతో సీఎం చంద్రబాబు అమృత్ పథకం తీసుకుని వచ్చారన్నారు. ఆ పథకం కింద 8వేల 500 కోట్లు మంజూరయ్యాయని, కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం ఇస్తే ఆ పథకం పూర్తి అవుతుందని తెలిపారు. అలాంటిది కేంద్రం రూ.600కోట్లు ఇచ్చినా జగన్ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వక ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వంలోనైనా వాటిని పూర్తి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అమృత్ పథకం ద్వారా మంచినీళ్లు ఇవ్వడంతో పాటు టిడ్కో ఇళ్లకు అలానే చేశారన్నారు. కనీసం 10శాతం పనులు కూడా చేయకుండా పాడుపెట్టారని, వాటికి మోక్షం కల్పించాలని కోరారు. ఈ ప్రశ్నకు స్పందించిన మంత్రి నారాయణ టిడ్కో ఇల్లు, అమృత్స్కీమ్ త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి 135లీటర్లు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మూడేళ్లలో అవన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## ఘనంగా వైఎస్సార్సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 12)**

స్థానిక వైయస్సార్ విగ్రహం నందు ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కార్యకర్తలకు ప్రజలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి, ఐ టి వింగ్ అధ్యక్షులు ఎర్రా రామకృష్ణ, దుద్దుగుంట మల్లికార్జున రెడ్డి, సర్పంచ్ అనుమోలు ప్రసాదు, దాసరి రవి, మన్నెం రమణయ్య, ఇడవలపాటి మాధవ, గడ్డం మాల్యాద్రి, గొల్లపూడి రమణయ్య, కడియాల రమణయ్య, మాదాల శ్రీను, దగ్గు మాటి శ్రీను, యంప్రాల మాధవ, ఎర్రా గోపాల్, చిడిపోతు రమేష్, వెన్నపూస మాల్యాద్రి రెడ్డి, నాలి దత్తు కుమార్ యాదవ్, పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి అనగానిని కలిసిన కందుకూరు టీడీపీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 12)**

కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ తరపున అమరావతిలో ఆరోగ్య శాఖ మంత్రి సత్య ప్రసాద్ని వారి ఆఫీస్ నందు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గంలోని పలు అంశములపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ దివి శివరాం, పొడపోటి శ్రీనివాసరావు , తోకల వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు



## తాగటానికి సిట్టింగ్ ఏర్పాటు చేసినా కఠిన చర్యలు

**కంభం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యస్ కొండారెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, కంభం ,మార్చి 12)**

ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం, బుధవారం బహిరంగ ప్రదేశాలలో అనగా... మద్యం షాపులు, కూల్ డ్రింక్ షాపులు, బడ్డీ కొట్లు, రోడ్ల ప్రక్కన ఎలాంటి అనుమతులు లేకుండా..విచ్చలవిడిగా మద్యం త్రాగటానికి సిట్టింగ్ ఏర్పాటు చేసే వారిపై కంభం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యస్. కొండారెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అనంతరం విస్తృత దాడులు చేసి కంభం మండలాలలో ఇప్పటి వరకు 6 చోట్ల కేసులు నమోదు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది. అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించటం జరుగుతుంది. ప్రస్తుత కొత్త ఎక్సైజ్ పాలసీ మొదలైన గత 4 నెలల కాలం లో కంభం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 32 బెల్టు షాపు కేసులు నమోదు, సుమారు 397 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కంభం ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధి లోని 3 మండలాల పరిధిలోని 12 మద్యం షాపు లలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అవకతవకలు లేకుండా వ్యాపార నిర్వహణ జరుగుతుంది. ఎంఆర్పీ రేట్ల కంటే ఎక్కువగా మద్యం అమ్మకాలు చేయడం గాని, వ్యాపార గంటలకంటే ముందు షాపులు తెరవడం గాని,రాత్రి 10 గంటల తర్వాత షాపులు తెరచి వ్యాపారం చేయడం గాని, షాపులలో లూజుగా మద్యం అమ్మడం గాని జరుగుట లేదు. కానీ గ్రామాలలో అక్కడక్కడ అనధికార మద్యం విక్రయాలు (బెల్టు షాపు) జరుగుతున్నట్లు మాకు సమాచారం ఉంది. వీటి పై ప్రతి రోజు దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రస్తుత పాలసీలో గత ఐదు నెలల కాలంలో బెల్టు షాపులపై దాడులు చేసి సుమారు 32 బెల్టు షాపు కేసులు నమోదు చేసి 34 మంది వ్యక్తుల పై కేసులను నమోదు చేయడం జరిగింది. సుమారు 397 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. బెల్ట్ షాపులు నిర్వహించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ రోజు స్పెషల్ డ్రైవ్ దాడులలో కంభం ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది యస్. కొండారెడ్డి, ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, ఈ ఎస్ టి ఎఫ్ మార్కాపురం వారి వారి సిబ్బంది పాల్గొన్నారు.గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని కంభం ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. కొండారెడ్డి తెలిపారు.





# నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 12)**

ప్రకాశం జిల్లా పరిధిలో లా,ఆర్డర్, నేరాలు , ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కోసం ఒంగోలు చెందిన ఒక్కంటి నవీన్ రుద్ర, బిందు హేచరీ, ఈతముక్కల అనే వ్యక్తి, అర్ధవీడు కు చెందిన సీడ్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్కే జిలాని , గెలిమిరెడ్డి తిరుపతి రెడ్డి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీకి అత్యాధునిక సాంకేతికత కూడిన డీజేఐ ఏఐఆర్3ఎస్ డ్రోన్ కెమెరాలను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌లను బహూకరించడం అభినందనీయమన్నారు. డ్రోన్ లను కొత్తపట్నం, అర్ధవీడు పోలీస్ స్టేషన్‌లకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు, నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కంభం సీఐ మల్లికార్జునరావు, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, అర్ధవీడు ఎస్ఐ సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.





# వై.పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల హాస్టల్ భవనానికి రూ.6 కోట్లు మంజూరు

## కూటమి ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 12)**

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్ నూతన భవనానికి 6 కోట్ల రూపాయలను మంజూరు చేసింది కూటమి ప్రభుత్వం - మొదట విడతగా 3 కోట్ల రూపాయలను విడుదల చేసింది ప్రభుత్వం. దీంతో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కృషి ఫలించినట్లుయింది. ఇప్పటికే ఎస్సీ బాలుర హాస్టల్‌కు 3 కోట్ల విడుదల చేయగా, విద్యార్థుల సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, వసతుల విషయంలో పట్టువిడువని విక్రమార్కుడిలా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ నిధులు రాబట్టుకుంటున్నారు ఎరిక్షన్ బాబు. విద్యార్థుల పక్షాన అభివృద్ధి, సంక్షేమం కోసం చేస్తున్న పనులకై ఎరిక్షన్ బాబుని తల్లిదండ్రులు, ప్రజలు విద్యార్థులు అభినందిస్తున్నారు.





# కాకాణి ఆధ్వర్యంలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 12)**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, మహానేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, నివాళు లర్పించి, అనంతరం కేక్ కట్ చేసి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కాకాణి. శాసనమండలి సభ్యులు మేరీగ మురళీధర్ , మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య , మాజీ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ మండల కన్వీనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# యర్రగొండపాలెంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 12)**


యర్రగొండపాలెంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్ల ప్రస్థానంలో కష్ట సుఖాల్లో అండగా నిలుస్తూ పార్టీ వెంటే నడుస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ నాయకులు,నేటికీ పార్టీ స్థాపించి 14 ఏళ్లు పూర్తిచేసుకొని 15వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో యర్రగొండపాలెం వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి పూలమాలతో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన మండల ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు.ఈ సందర్భంగా వైఎస్సార్ కుటుంబ సభ్యులందరికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచేరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఐటీయూ జెండాను తొలగించిన నేషనల్ హైవే అధికారులు

## ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎవరికీ ఎలాంటి ఇబ్బందిలేని చోట ఉన్న సీఐటీయూ జండాను తొలగింపు

## నేడు ఉదయం మా జెండాను అదేచోట ఆవిష్కరణ చేస్తామన్న సీఐటీయూ మండల నాయకులు



**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 12)**

కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్లో సిఐటియు జెండాను నేషనల్ హైవే అథారిటీ వారు రోడ్డుకు ఎటువంటి అడ్డంకులు, ఆటంకులు లేకుండా ఎక్కడో పక్కన ఉన్న సిఐటియు జెండాను హమానుషంగా దౌర్జన్యంగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇరగకొట్టేశారు. ఈ జెండాను దాదాపు 20 సంవత్సరాల నుండి ఇక్కడ ప్రతి సంవత్సరం మేడే కార్యక్రమంలో జరుపుకుంటూ ఖమ్మం పట్టణంలోని అన్ని రంగాలకు సంబంధించిన కార్మికులు ఈ జెండాను ఆవిష్కరిస్తున్నారు. అలాంటి జెండాను దౌర్జన్యంగా పడేసి కార్మికుల మనోభావాలను దెబ్బతీసి మనస్థాపానికి గురి చేసే కార్యక్రమాలను నేషనల్ హైవే అథారిటీ వాళ్లు మానుకోవాలని కోరుతున్నాం. రేపు ఉదయం 10 గంటలకు మళ్లీ తిరిగి అదే స్థలంలో జెండాను పున్న నిర్మాణం చేసి ఆవిష్కరిస్తామని సిఐటియుగా మేము అధికారులను కోరాం. అధికారులందరూ సహకరించాలని అందర్నీ కోరుతున్నామన్నారు. లేని పక్షంలో రేపు ఉదయము కందులాపురం సెంటర్ జండా పడగొట్టిన దగ్గరే ధర్నా కార్యక్రమం, నిరసన కార్యక్రమాలు చేస్తామని సీఐటీయూ నాయకులు, కార్మికులు తెలిపారు.



